శ్రీరస్తు!        శుభమస్తు !!        అవిఘ్నమస్తు !!!

# వినాయకచవితి

మనం జరుపుకునే పండుగలు మన సంస్కృతిని ప్రతిబింబిస్తుంటాయి. అలాంటి వాటిలో అత్యంత ప్రధానమైన పండుగ వినాయకచవితి. ప్రణవస్వరూపుడైన శ్రీ మహాగణపతి మధ్యాహ్న సమయమున పార్వతీ తనయుడుగా భాద్రపద శుద్ధ చవితినాడు ఆవిర్భవించిన రోజు. అందుకే మధ్యాహ్నం చవితి ఉన్న రోజునే 'వినాయకచవితి'ని జరుపుకుంటారు. గణపతి శీఘ్రంగా అనుగ్రహించి విద్యాబుద్ధులనిచ్చే దయామయుడు. గణపతిని పూజించుట వలన అన్నీ శుభాలు జరుగుతాయి. కావున ఇంటిల్లిపాదీ, ఊరూ-వాడా జరుపుకునే పండుగ ఇది.

॥ఓం॥

॥ గం గణపతయే నమః॥

**విశ్వేశం మాధవం డుంఢిం దండపాణించ భైరవమ్**
**వందే కాశీం గుహం గంగాం భవానీం మణికర్ణికామ్**
**వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమప్రభ**
**నిర్విఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా॥**

ప్రతినిత్యం పఠించండి!
దిగ్విజయంగా ముందుకు నడవండి!!

**ఖగోళ గణపతి**

పురాణ కథల్లో ఎలావున్నప్పటికీ ఖగోళ విజ్ఞానం ప్రకారం భాద్రపద శుద్ధ చవితికి ప్రత్యేకత ఉంది. ఈ రోజు తెల్లవారుఝామున ఉత్తరాకాశంలో సప్తఋషీ మండలానికి దగ్గరగా ఒక నక్షత్ర మండలం ఉదయిస్తుంది. ఈ నక్షత్రాలను ఒక క్రమంలో కలుపుకుంటూ గీత గీస్తే అది వినాయకుడి ఆకారాన్ని సూచిస్తుంది. దీని కిందగా మిణుకుమిణుకుమనే నక్షత్ర సముదాయాన్ని రేఖీకరిస్తే అది ఎలుకలా కనిపిస్తుంది. ఈ మొత్తం నక్షత్ర మండలాన్ని గణేశ మండలం అంటారు. సూర్యోదయానికి ముందు ఇది బాగా కనిపిస్తుంది. ఈ ఖగోళ హేలకు సంకేతంగా వినాయకచవితిని జరుపుకుంటారు. శివపుత్రుడైన వినాయకుని ఆరాధన సకల శుభప్రదమని విఘ్నహరమని గణేశ సాహిత్యం అభయమిస్తోంది.

★★★★★

# వివిధ దేశాల్లో గణపతి

మనదేశంలోనే కాకుండా అమెరికా, ఇటలీ, చైనా, జపాన్, నేపాల్, బర్మా, సుమత్రా, జావా, బోర్నియో, సయాం, ఇంగ్లాండు లాంటి దేశాల్లో కూడా గణేశారాధనం జరుగుతుంది. నేపాల్‌లో గణపతిని సూర్యవినాయకుడని పిలుస్తారు. ఋగ్వేదం అభివర్ణించిన వినాయకుడిని హెచ్.హెచ్.విల్సన్, మాక్స్‌ముల్లర్ వంటి విదేశీపండితులు అగ్నిస్వరూపంగా భావిస్తారు. వినాయకుడు భక్తిజ్ఞానవైరాగ్యాలకు అధిదేవుడని ఓల్డెన్‌బెర్గ్, కెయిగీ వంటివారు అభివర్ణించారు. వనౌషధి దేవతగా, చంద్రశక్తి కారకుడిగా హిల్‌బ్రాంట్ వర్ణించాడు. గ్రీకుల పురాణం దేవుడు జానస్ గజముఖుడు. మనిషి శరీరం ఏనుగు ముఖంగల ఒక దేవుడ్ని రెడ్‌ఇండియన్లు, మెక్సికన్లు అర్చిస్తారు.

★★★★★

## "లోకా సమస్తాః సుఖినో భవన్తు"

'గో బ్రాహ్మణేభ్య శుభమస్తు నిత్యం....' అన్న ఆర్యోక్తి ప్రకారం గోవులు, బ్రాహ్మణులు ఎక్కడ సుఖశాంతులతో నిత్యం విలసిల్లుతుంటారో ఆ ప్రదేశాలు, వాటి పరిసర ప్రాంతాలలో నివసించే సమస్త జనావళి సుఖసంతోషాలతో వర్ధిల్లుతాయని వేదాలు తెలుపుతున్నాయి. ఈ ఆర్యోక్తి ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా గోవులు, బ్రాహ్మణులు సుఖసంతోషాలతో ఉండడానికి తాము చేయదగిన సహాయసహకారాలు అందించాలనే సదుద్దేశ్యంతో 'బ్రాహ్మణబంధుడాట్‌కామ్' ప్రారంభించడం జరిగింది. ఈ వెబ్‌సైట్ ద్వారా మనమందరం చేయవలసిన నిత్య నైమిత్తిక కర్మలను సక్రమంగా సవివరమైన అవగాహనతో చేసుకోవాలనే సదుద్దేశ్యంతో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి వీలైనంత ఎక్కువ మంది చేత తాము నిర్వర్తించవలసిన కర్మలను చేయుటకు దోహదపడటానికి ప్రయత్నిస్తోంది.

2011 నవంబరు నెలలో ప్రారంభమైన ఈ సంస్థ బాలారిష్టాలను అధిగమించి 2012 జనవరి మాసంలో దాదాపుగా మరచిపోయిన బ్రాహ్మణ ప్రముఖులను జ్ఞప్తికి తెస్తూ ఒక క్యాలెండరును మరియు శ్రీ నందన నామ సంవత్సరం సందర్భంగా పంచాంగమును విడుదల చేసింది. ఈ రెండూ కూడా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో అభిమానులను సంపాదించిపెట్టాయి. అలాగే, ఉగాది సందర్భంగా జరిగిన సుందరకాండ పారాయణము, పంచాంగ శ్రవణము అందరినీ ఆకర్షించి సంస్థ భావి కార్యాచరణకు నూతన ఉత్తేజాన్ని కలిగించాయి. తదుపరి 'సంధ్యావందనము – దాని విశిష్టత, ఆవశ్యకత' మరియు 'మహాలయపక్షాలు–మన బాధ్యత' అనే అంశాలపై ప్రసంగాలను ఏర్పాటు చేయడమైంది. అంతే గాకుండా, ఈ సంస్థద్వారా అనేక సేవా కార్యక్రమాలు కూడా జరగాలనే ఉద్దేశ్యంతో వైశాఖమాసంలో సుమారు 40 రోజుల పాటు ప్రతిరోజూ 40 లీటర్ల మజ్జిగను ఉచిత పంపిణీ చేయుట జరిగింది. కార్తీకమాసంలో ఏర్పాటుచేసిన గోపూజా కార్యక్రమానికి సుమారు 70 కుటుంబాలు పూజను నిర్వహించుకొని గోమాతపై తమ భక్తి ప్రపత్తులు చాటుకొన్నారు.

2013 ఉగాది సందర్భంగా 100 సంవత్సరములు దాటిన శ్రీ యల్లంరాజు గోపాలకృష్ణ మూర్తి మరియు శ్రీమతి కాసరబాద వరలక్ష్మి గార్లను, వీరితోపాటు 80 సంవత్సరములు ఆపైబడిన 10 మంది దంపతులను సత్కరించటం జరిగింది. తరువాత బ్రహ్మశ్రీ చిఱ్ఱావూరి శివరామకృష్ణశర్మగారిచే పంచాంగశ్రవణం జరిగింది. ఇంతకు మునుపులాగే 2013 వేసవిలో ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని కొనసాగించటం జరిగింది. కీర్తిశేషులు అమరగాయకులు శ్రీ ఘంటసాల వేంకటేశ్వరరావు శతజయంతి సందర్భంగా ఆరు నుండి పదిహేను సంవత్సరములలోపు పిల్లలకు భక్తి పాటల పోటీని నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.

2013 జూలై మాసంలో ఈ సంవత్సరం 10వ తరగతిలో ఉత్తీర్ణులై అత్యధిక మార్కులు సాధించిన పేదబ్రాహ్మణ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు మరియు పురుషసూక్తం స్వరయుక్తంగా చదివే పోటీని నిర్వహించడం, పురుషసూక్తం యొక్క అర్థం పరమార్థాన్ని శ్రీ నూకల యజ్ఞనారాయణ శాస్త్రి గారిచే చెప్పించడం, వంటి కార్యక్రమాలను జరిపించడమైనది. అలాగే, ఈ వినాయక చవితి సందర్భంగా స్కూల్ విద్యార్థులకు చిత్రలేఖనం మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుచున్నది. ఇదే స్ఫూర్తితో ముందు ముందు మరిన్ని కార్యక్రమాలను బ్రాహ్మణత్వం మరియు హిందూధర్మం అభివృద్ధి చెందేలాగున నిర్వహించాలని ఈ సంస్థ అనేకమందికి మరింత చేరువ అవ్వాలని ఆశిస్తున్నాం. ఈ మా సంస్థ ఎవరివద్ద నుండి విరాళాలు ఆశించకుండా ఈ వెబ్‌సైటుకు వచ్చే వ్యాపార ప్రకటనల ద్వారా వివిధ కార్యక్రమాలు భవిష్యత్తులో చేయతలపెట్టింది. కావున మీకు అవాకాశముంటే మీరు కాని లేదా మీ స్నేహితులు, బంధువుల ద్వారా ఈ వెబ్‌సైటుకు వ్యాపార ప్రకటనలు ఇప్పించి మీ వంతు సహాయసహకారాలు ఎల్లవేళలా అందించమని కోరుచున్నాము.

ఓం శాంతిః శాంతిః శాంతిః

– బ్రాహ్మణబంధుడాట్‌కామ్

**పూజకు కావలసిన వస్తువులు:**

ప్రమిదలు లేదా కుందులు (వెండివి లేక ఇత్తడి); వత్తులు; పీఠము; పాలవెల్లి; వినాయకుని ప్రతిమ (మట్టితో చేసినది); రెండు జలపాత్రలు; పంచపాత్ర; ఉద్ధరిణె; అరివాణము; అగరుబత్తీలు; పెట్టుటకు పరికరము; పసుపు, కుంకుమ, అక్షతలు, గంధము ఉంచుటకు పాత్రలు; సాంబ్రాణి ధూపము వేయుటకు పాత్ర; పూజాద్రవ్యము, పూలు, పండ్లు ఉంచుటకు పళ్ళెములు; హారతి ఇచ్చుటకు పరికరము; జలము వదలటానికి పళ్ళెము; పన్నీరు జల్లు సాధనము; గంట; అర్ఘ్యపాద్యాదులకు పాత్రలు; నైవేద్యం ఉంచుటకు పాత్రలు; పీఠంపై వేయుటకు నూతన తెల్లటి వస్త్రము; కొబ్బరికాయ కొట్టడానికి ఱాయి; అగ్గిపెట్టె.

**పూజా ద్రవ్యములు**:

పసుపు, కుంకుమ, పూలు, జలం, ఆవుపాలు, ఆవుపెరుగు, ఆవునెయ్యి, తేనె, పటికబెల్లం, ఫలోదకం (కొబ్బరినీరు), శ్రీగంధము, బియ్యం, యజ్ఞోపవీతం (దూదితో సన్నగా పొడుగ్గా చేసి పసుపు, కుంకుమ అద్దాలి), వస్త్రాలు (దూదితో గుండ్రముగా రాగిపైసా అంత పరిమాణంలో బిళ్ళలుగా చేసి పసుపు, కుంకుమ అద్దాలి), గుగ్గిలం, అగరువత్తులు, హారతి కర్పూరం, వత్తులు, సాంబ్రాణి, పండ్లు (అరటి, రేగు, ద్రాక్ష, ఖర్జూరము, జామ, దానిమ్మ, నేరేడు, పనస, మాదీఫలము, మామిటి, యాపిల్, వెలగ, బత్తాయి మొదలైనవి), బెల్లం (పానకం చేయుటకు), పెసరపెప్పు (వడపప్పుకోసం), వివిధరకాల పూలు (మల్లె, బంతి, చామంతి, గన్నేరు, తామర, తంగేడు, కలువ, కనకాంబరం, దేవకాంచన, సంపెంగ), పత్రి (ఇరవై ఒక్కరకాల ఆకులు).

**పంచామృత స్నాన ద్రవ్యములు**:

ఆవుపాలు, ఆవుపెరుగు, ఆవునెయ్యి, తేనె, పటికబెల్లం పానకం

**మధుపర్క ద్రవ్యములు**:

చెఱకు రసము, తేనె, ఆవుపాలు, ఆవుపెరుగు, ఆవునెయ్యి

**తాంబూల ద్రవ్యములు**:

వక్క, జాజికాయ, జాపత్రి, లవంగం, చలువ మిరియాలు, యాలకులు, లేత తమలపాకులు

**నైవేద్యం**:

మనం ఏయే ఆహారపదార్థాలను భుజిస్తామో ఆ యా పదార్థాలను భగవంతునికి సమర్పించాలి. ముఖ్యంగా ఉండ్రాళ్ళు, కుడుములు, పాయసం, వడపప్పు.

ముందుగా పాలవెల్లికి పసుపు పూసి, మామిడాకులు కట్టి ఈశాన్యమునగాని, ఉత్తరమునగాని లేక తూర్పునగాని వ్రేలాడగట్టి ఫలములు, పుష్పములు, కూరగాయలతో నిండుగా అలంకరించుకోవలెను. ఆ పాలవెల్లి క్రింద చిన్న పీటను ఉంచి దానికి పసుపు పూసి, దానిపై కుంకుమ, వరిపిండితో ముగ్గు వేసి, దానిపై ఒక తమలపాకును (కొస తూర్పువైపు ఉండునట్లు) ఉంచి దానిపై వినాయకుని ప్రతిమను ఉంచవలెను.

## గణేశ ప్రాతః స్మరణమ్

ప్రాతః స్మరామి గణనాథ మనాథబంధుం
సిందూర పూగపరిశోభిత గణ్డయుగ్మం
ఉద్దండ విఘ్న పరిఖణ్డన చణ్డదణ్డ
మాఖణ్డలాది సురనాయక బృందవన్ద్యమ్

ప్రాతర్నమామి చతురానన వన్ద్యమాన
మిచ్చానుకూల మఖిలం చ వరం దదానం
తం తున్దిలం ద్విరసనాధిప యజ్ఞసూత్రం
పుత్రం విలాస చతురం శివయోశ్శివాయ

ప్రాతర్భజా మ్యభయదం ఖలుభక్తశోక
దావానలం గణవిభుం వరకుంజరాస్యం
అజ్ఞాన కానన వినాశన హవ్యవాహ
ముత్సాహ వర్ధన మహం సుతమీశ్వరస్య

శ్లోకత్రయమిదం పుణ్యం సదా సామ్రాజ్యదాయకం
ప్రాతరుత్థాయ సతతం యః పఠేత్ప్రయతః పుమాన్

(ప్రాతః కాలములో మేలుకుంటూనే మహాగణపతిని స్మరించాలి. ప్రశాంత చిత్తంతో నిత్యకార్యక్రమాలు నిర్వర్తించగలుగుతాము. జయం, గౌరవం, కీర్తి, అదృష్టం తప్పక లభిస్తాయి)

"శిలా రూపంలో వున్న వినాయకుడిని ఆరాధిస్తే జ్ఞానసిద్ధి లభిస్తుంది. రాగి విగ్రహ రూపంలో వున్న విఘ్నేశ్వరుడిని పూజిస్తే ఐశ్వర్యం లభిస్తుంది. వెండి ప్రతిమ రూపంలో వినాయకుడిని పూజిస్తే ఆయుర్దాయం లభిస్తుంది. బంగారు ప్రతిమగా వినాయకుడిని అర్చిస్తే సంకల్పసిద్ధి లభిస్తుంది. అయితే... మృత్తికా (మట్టితో చేసిన) వినాయకుడిని పూజిస్తే సర్వం సిద్ధిస్తుంది."

– ***గణేశ పురాణము***

గణపతి అష్టకం పఠనం వలన వాంఛా సిద్ధి, గణపతి స్తోత్ర పఠనం వలన సంతాన సిద్ధి, గణపతి సహస్రనామాల పఠనం వలన కోరికలు నెరవేరుతాయి. బుద్ధికి కారకుడైన బుధుడు అధిష్ఠాతగా కలిగిన బుధవారం నాడు బుద్ధికి అధిదేవత అయిన గణపతిని పూజించడం వలన సద్బుద్ధి కలుగుతుంది. ప్రతి నిత్యం సూర్యోదయం వేళ నాలుగుసార్లు (గణపతి నవరాత్రుల్లో) సంకటహర గణపతి స్తోత్రాన్ని పఠిస్తే కష్టాలను ఎదుర్కోగల శక్తి లభిస్తుంది. నిరుద్యోగులకు ఉద్యోగ ప్రాప్తి, అవివాహితులకు వివాహం, చేపట్టిన పనులు నిర్విఘ్నంగా జరుగుతాయి. బుద్ధి కుశలత, ఆయురారోగ్యాభివృద్ధి, సకల కార్యజయము, అన్ని కోరికలూ ఫలిస్తాయి.

**దర్శనం** ఆధ్యాత్మిక మాస పత్రిక సౌజన్యంతో

## పూజా విధానము

ఈ వినాయక వ్రతాన్ని చేయదలుచుకొన్నవారెవరైనా సరే ప్రాతః సమయమున నిద్రలేచి, కాలకృత్యములుగావించి, మంగళస్నానము చేసి, స్త్రీపురుషులిరువురు కూడా శుభ్రమైన వస్త్రధారణగావించి (గోచీపోసి కట్టుకుని), ముఖమునందు కుంకుమ బొట్టు పెట్టుకుని, కావలసిన పూజాద్రవ్యములు సిద్ధం చేసుకుని, ప్రథమంగా భగవంతుణ్ణి నమస్కరిస్తూ ఈ క్రింది విధముగా ప్రారంభించాలి.

హరిః ఓం

।। ఓం।।

(ముందుగా 'ఓం'కారాన్ని మూడు మాఱులు పలుకుతూ విఘ్నేశ్వరుణ్ణి ధ్యానించాలి)

## దీపారాధన

(ఈ క్రింది శ్లోకాన్ని చదువుతూ దీపాన్ని వెలిగించి, దీపపు కుంది వద్ద అక్షతలుంచి నమస్కరించాలి)

**శ్లో॥ భోదీపదేవ రూపస్త్వం, కర్మసాక్షీ హ్యవిఘ్నకృత్**

**యావత్పూజాం కరిష్యామి తావత్వం సిద్ధిదో భవ**

దీపారాధన ముహూర్త స్సుముహూర్తోస్తు

**శుచిమార్జనమ్**

(కుడిచేయి వైపున పంచపాత్ర అందులో జలం పోసి, తులసి ఆకుల గుత్తి కాని, మామిడి ఆకు మఱియు ఉద్ధరిణె ఉండాలి)

**అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాం గతోఽపివా,**

**యః స్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతర శ్శుచిః**

(అని పఠించుచు అర్ఘ్యపాత్రలోని జలమును ఉద్ధరిణెతో తీసుకుని కుడిచేతి బ్రొటనవేలు, మధ్య, ఉంగరపు వేళ్ళతో జలమును మూడు మాఱులు 'పుండరీకాక్ష' అనుచు శిరస్సుపై జల్లుకొనవలెను)

**హే ఘంటే! సుస్వరే! రమ్యే! ఘంటా ధ్వని విభూషితే।**

**నాదయన్తం పరానందం ఘంటా దేవీం ప్రపూజయేత్॥**

(అని ఘంటను పూజించవలెను)

**ఘంటానాదం** (ఘంటను మ్రోగిస్తూ ఈ క్రింది శ్లోకమును చెప్పవలెను)

**ఆగమార్థం తు దేవానాం గమనార్థంతు రక్షసాం।**

**కుర్యాత్ ఘంటారవం తత్ర దేవతాహ్వాన లాంఛనమ్॥**

**భూమి ప్రార్థన**

**పృథ్వి త్వయా ధృతా లోకా దేవి! త్వం విష్ణునా ధృతా।**

**త్వం చ ధారయ మాం దేవి! పవిత్రం కురుచాసనమ్॥**

## ధ్యానమ్

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।

ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప శాంతయే॥

అగజానన పద్మార్కం, గజానన మహర్నిశమ్।
అనేకదం తం భక్తానామేకదంత ముపాస్మహే॥

దేవీం వాచ మజనయంత దేవా స్తాం విశ్వరూపాః పశవో వదంతి।
సా నో మంద్రేష మూర్జం దుహనా ధేనుః వా గస్మా నుపసుష్టు తైతు॥

య శ్శివో నామరూపాభ్యాం యా దేవీ సర్వమంగళా।
తయోః సంస్మరణాత్పుంసాం సర్వతో జయమంగళమ్॥

తదేవ లగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ।
విద్యాబలం, దైవబలం తదేవ, లక్ష్మీపతే తేఽంఘ్రియుగం స్మరామి॥

యత్ర యోగేశ్వరః కృష్ణః యత్ర పార్థోధనుర్ధరః।
తత్ర శ్రీర్విజయోభూతి ర్ధ్రువానీతిర్మతిర్మమ॥

అనన్యాశ్చిన్తయన్తోమాం, యే జనాః పర్యుపాసతే।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం॥

స్మృతే సకల కళ్యాణ భాజనం యత్రజాయతే।
పురుషస్తమజం నిత్యం వ్రజామి శరణం హరిమ్॥

సర్వదా సర్వ కార్యేషు నాస్తి తేషా మమఙ్గళమ్।
యేషాం హృదిస్థో భగవాన్ మఙ్గళాయతనం హరిః॥

లాభస్తేషాం, జయస్తేషాం, కుతస్తేషాం పరాభవః।
యేషా మిన్దీవరశ్యామో హృదయస్థో జనార్దనః॥

ఆపదామపహర్తారం దాతారం సర్వ సంపదామ్।
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్॥

సర్వ మంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధకే।
శరణ్యే త్ర్యంబకే దేవి! నారాయణి! నమోస్తుతే॥

సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః।
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః॥
ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః।
వక్రతుణ్డః శూర్పకర్ణో హేరమ్బః స్కన్ద పూర్వజః॥
షోడశైతాని నామాని, యః పఠేచ్ఛృణుయా దపి,

విద్యారంభే వివాహేచ, ప్రవేశే నిర్గమే తథా।
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్యనజాయతే।।
అభీప్సితార్థ సిద్ధ్యర్థం పూజితోయ స్సురైరపి।
సర్వవిఘ్నచ్ఛిదే తస్మై శ్రీ గణాధిపతయే నమః।।

శ్రీ లక్ష్మీనారాయణాభ్యాం నమః, వాణీ హిరణ్య గర్భాభ్యాం నమః, ఉమామహేశ్వరాభ్యాం నమః, శచీపురందరాభ్యాం నమః, అరుంధతీ వశిష్ఠాభ్యాం నమః, ఇంద్రాద్యష్ట దిక్పాలక దేవతాభ్యో నమః, శ్రీ సీతారామాభ్యాం నమః, సర్వేభ్యో మహాజనేభ్యో నమః

**ఆచమనమ్** (ఎడమ చేతితో ఒక ఉద్ధరణితో నీళ్ళు తీసుకొని కుడి అరచేతిలో పోసుకొని...)

ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా

(అని చెప్పుచూ హస్తమును గోకర్ణములాగా మలచి – బొటనవ్రేలును చూపుడువ్రేలు మరియు మధ్యవ్రేలు మధ్యనుండి వెలుపలివైపుగా ఉంచి – అరచేతిలో మినపగింజ ప్రమాణముగల శుద్ధమైన ఉదకమును పోసుకొని మూడు మాఱులు త్రాగవలెను.)

ఓం గోవిందాయ నమః, ఓం విష్ణవే నమః (అని పఠిస్తూ అరచేతులు రెంటినీ కడుగుకొనవలెను)
ఓం మధుసూదనాయ నమః, ఓం త్రివిక్రమాయ నమః (అని పెదవులు రెంటిని తుడుచుకొనవలెను)
ఓం వామనాయ నమః, ఓం శ్రీధరాయ నమః (మంత్రం పఠిస్తూ తలపై నీళ్ళు జల్లుకొనవలెను)
ఓం హృషీకేశాయ నమః (ఎడం చేతిమీద నీళ్ళు జల్లుకొనవలెను)
ఓం పద్మనాభాయ నమః (పాదంపై నీళ్ళు జల్లుకోవాలి)
ఓం దామోదరాయ నమః (తలపై నీళ్ళు జల్లుకొనవలెను)
ఓం సంకర్షణాయ నమః (అన్ని వ్రేళ్ళతోనూ గడ్డాన్ని ముట్టుకోవాలి)
ఓం వాసుదేవాయ నమః, ఓం ప్రద్యుమ్నాయ నమః (ముక్కును త్రాకవలెను)
ఓం అనిరుద్ధాయ నమః, ఓం పురుషోత్తమాయ నమః,
ఓం అధోక్షజాయ నమః, ఓం నారసింహాయ నమః (కళ్ళను, చెవులను త్రాకవలెను)
ఓం అచ్యుతాయ నమః (మంత్ర పఠనం చేస్తూ నాభిని త్రాకాలి)
ఓం జనార్దనాయ నమః (చేతి చివరి భాగముతో హృదయాన్ని స్పృశించవలెను)
ఓం ఉపేంద్రాయ నమః (చేతి కొనను తలపై ఉంచుకొనాలి)
ఓం శ్రీ హరయే నమః, ఓం శ్రీ కృష్ణాయ నమః (అని స్మరిస్తూ కుడి, ఎడమ భుజాలను త్రాకాలి)

**భూతోచ్చాటనమ్**

**ఉత్తిష్ఠంతు భూత పిశాచాః ఏతే భూమిభారకాః**
**ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే**

(అని కుడిచేతిలో ఉదకమును తీసుకుని చుట్టూతా (కూర్చున్నచోటు) చల్లవలెను)

**అథ ప్రాణాయామః**

**ఓం దైవీ గాయత్రీ ఛన్దః ప్రాణాయామే వినియోగః ఓం భూః। ఓం భువః। ఓగ్ం సువః। ఓం మహః। ఓం జనః। ఓం తపః। ఓగ్ం సత్యం। ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్యధీమహి। ధియోయోనః ప్రచోదయాత్। ఓం ఆపోజ్యోతీరసోఽమృతం బ్రహ్మభూర్భువస్సువరోమ్।।**(అని ముక్కును విడువవలయను)

**దేశ కాల సంకీర్తనము**

మమ ఉపాత్త, సమస్త దురితక్షయ ద్వారా, శ్రీ పరమేశ్వర ముద్దిశ్య, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభే శోభనే ముహూర్తే, శ్రీ మహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః, ద్వితీయ పరార్థే, శ్వేత వరాహ కల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమ పాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోః దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య వాయవ్య దిగ్భాగే, కృష్ణా గోదావరీ మధ్యప్రదేశే, శుభే శోభన (స్వగృహే/వసతి గృహే) సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర సన్నిధౌ, అస్మిన్ వర్తమాన వ్యావహారిక, చాంద్రమానేన శ్రీ విజయ నామ సంవత్సరే దక్షిణాయనే వర్షఋతౌ భాద్రపద మాసే శుక్ల పక్షే చతుర్థీ తిథౌ ఇందు వాసరే శుభనక్షత్ర, శుభయోగ, శుభకరణ

**సంకల్పము**

ఏవం గుణ, విశేషణ విశిష్టాయాం, శుభతిథౌ......... (ఎవరి గోత్రమును వారు చదువుకొనవలెను) గోత్రోద్భవస్య .......... (ఎవరి పేరును వారు చదువుకొనవలెను) నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య సహకుటుంబానాం క్షేమ స్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్ధ కామ మోక్ష చతుర్విధ ఫల పురుషార్ధ సిద్ధ్యర్థం, పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం, సకల కార్యేషు సర్వదా దిగ్విజయ సిద్ధ్యర్థం, మనోవాంఛాఫల సిద్ధ్యర్థం, సమస్త మంగళావాప్త్యర్థం, వర్షే వర్షే ప్రయుక్త వరసిద్ధి వినాయక దేవతా ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే।

(అక్షతలను, నీటిని చేతిలోకి తీసుకొని పళ్ళెంలోకి వదలాలి)

**కలశారాధన**

తదంగత్వేన కలశారాధనం కరిష్యే

(అని కుడిచేయి మధ్యవేలితో పంచపాత్రలో ఉన్న నీటిని స్పృశించవలెను)

**"కలశం గంధపుష్పాక్షతై రభ్యర్చ్య"**

(ఒక కలశ పాత్ర నిండా ఉదకముంచి, అందు సువాసన గల పుష్పములు లేక తమలపాకు, అక్షతలు వేసి, కలశము చుట్టూ గంధము కుంకుమతో మూడు బొట్లు పెట్టి, కలశమును కుడి హస్తముతో మూసి ఈ క్రింది శ్లోకములను పఠించవలెను)

**కలశస్య ముఖే విష్ణుః కంఠేరుద్ర స్సమాశ్రితాః।**
**మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణాః స్మృతాః।।**
**కుక్షౌతు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా।**
**ఋగ్వేదోఽథ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణః।।**
**అంగైశ్చస్సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః।**
**ఆయాన్తు దేవ పూజార్థం దురితక్షయకారకాః।।**

(కలశము నందలి జలమును పుష్పముతో త్రిప్పుచూ ఈ క్రింది మంత్రమును ఉచ్చరింపవలెను)

ఆకలశేషు ధావతి పవిత్రే పరిషిచ్యతే ఉక్థైర్యజ్ఞేషు వర్ధతే
ఆపో వా ఇదగ్ం సర్వం విశ్వా భూతా న్యాపః
ప్రాణావాఆపః పశవ ఆపోఽన్నమాపోఽమృత మాపః
సమ్రా డాపో విరాడాపః స్వరాడాప శ్ఛందాగ్స్యాపో
జ్యోతీగ్ం ష్యాపో యజూగ్ం ష్యాపః సత్యమాపః
సర్వా దేవతా ఆపో భూర్భువస్సువరాప ఓం।

గంగే! చ యమునే! చైవ గోదావరి! సరస్వతి!
నర్మదే! సింధు కావేరి! జలేస్మిన్ సన్నిధిం కురు
కావేరీ తుంగభద్రా చ కృష్ణవేణీ చ గౌతమీ
భాగీరథీతి విఖ్యాతాః పంచగంగా ప్రకీర్తితాః

**పూజార్థం కలశోదకేన పూజా ద్రవ్యాణి దేవమణ్డప మాత్మానమ్ సంప్రోక్ష్య॥**

(అని కలశము నందలి జలమును పుష్పముతో పూజాద్రవ్యాలపైననూ, దేవుని పైననూ, తమ పైననూ జల్లుకొనవలెను)

ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం హరిద్రా గణపతి పూజాం కరిష్యే

## పసుపు గణపతి పూజ

(ఒక పళ్ళెములో బియ్యము పోసి దానిపై ఒక తమలపాకు తూర్పుదిక్కునకు అగ్రముంచి పసుపుతో అంగుళం పరిమాణంలో గణపతిని తయారుచేసి తమలపాకుపైనుంచి అలంకరించి పూజించవలెను)

**ధ్యానమ్** (పుష్పముగాని అక్షతలుగాని చేతనుంచుకొని ఈ క్రింది ప్రకారం ధ్యానము చేయవలెను)

**శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం।**
**ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే॥**

**మం॥ గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనా ముపమ శ్రవస్తమమ్।**
**జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆన శ్శృణ్వ న్నూతిభి స్సీద సాదనమ్॥**

శ్రీ మహగణాధిపతయే నమః ధ్యాయామి, ధ్యానం సమర్పయామి
ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ఆవాహయామి
ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ఆసనం సమర్పయామి (అక్షతలను వేయవలెను)
ఓం శ్రీ మహాగణాధిపతయే నమః పాదయోః – పాద్యం సమర్పయామి
(కలశములోని నీళ్ళు స్వామిపై చల్లవలెను)
ఓం శ్రీ మహాగణాధిపతయే నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి
(కలశములోని నీళ్ళు స్వామిపై చల్లవలెను)
ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ముఖే – ఆచమనీయం సమర్పయామి
(కలశములోని నీళ్ళు స్వామిపై చల్లవలెను)

మం।। ఆపోహిష్ఠామయోభువస్తాన ఊర్జేదధాతన। మహేరణాయ చక్షసే।
యోవశ్శివ తమోరసస్తస్య భాజయతేహనః ఉశతీరివ మాతరః
తస్మాఅరంగ మామవో యస్య క్షయాయ జిన్వథ। ఆపోజనయథాచనః।।
ఓం శ్రీ మహాగణాధిపతయే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి
(కలశములోని నీళ్ళు స్వామిపై చల్లవలెను)

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి
(పళ్ళెములో నీళ్ళు వదలవలెను)

మం।। అభివస్త్రాసువసనాన్యర్షాభిధేనూస్సుదుఘాః పూయమానాః
అభిచన్ద్రా భర్తవేనో, హిరణ్యాభ్యశ్వాన్ రథినోదేవ సోమ।।
ఓం శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రం సమర్పయామి
(పసుపు, కుంకుమతో కలిపిన వత్తి పత్తినుంచవలెను)

శ్లో।। యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్।
ఆయుష్య మగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః।।
ఓం శ్రీ మహాగణాధిపతయే నమః యజ్ఞోపవీతం సమర్పయామి
(యజ్ఞోపవీతమును సమర్పించవలెను. లేనిచో అక్షతలు ఉంచవలెను)

శ్లో।। గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం
ఈశ్వరీగ్‌ం సర్వభూతానాం తామిహోపహ్వయేశ్రియం।।

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః శ్రీ గంధాన్ ధారయామి (అని గంధం ఉంచవలెను)

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః గంధస్యోపరి అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి (అని అక్షతలు ఉంచవలెను)

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః హరిద్రా కుంకుమ సుగంధ పరిమళ ద్రవ్యాణి సమర్పయామి
(పసుపు, కుంకుమ ఉంచవలెను)

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః పుష్పైః పూజయామి (అని పుష్పములతో పూజింపవలెను)

**అథ శ్రీ షోడశనామ పూజా** (రకరకాల పూలతో స్వామిని పూజింపవలెను)

ఓం సుముఖాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః
ఓం వక్రతుండాయ నమః
ఓం ఏకదంతాయ నమః
ఓం గణాధిపాయ నమః
ఓం శూర్పకర్ణాయ నమః
ఓం కపిలాయ నమః
ఓం ధూమకేతవే నమః
ఓం హేరంబాయ నమః
ఓం గజకర్ణికాయ నమః
ఓం గణాధ్యక్షాయ నమః
ఓం స్కందపూర్వజాయ నమః
ఓం లంబోదరాయ నమః
ఓం ఫాలచంద్రాయ నమః
ఓం మహాగణాధిపతయే నమః
ఓం వికటాయ నమః
ఓం గజాననాయ నమః

నానావిధ పరిమళపత్ర పుష్పాణి సమర్పయామి

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధూపమాఘ్రాపయామి (అగరువత్తి వెలిగించి ధూపం చూపించవలెను)
ఓం శ్రీ మహాగణాధిపతయే నమః దీపం దర్శయామి (దీపము చూపించవలెను)

**నైవేద్యం** (పండుగాని, బెల్లముగాని ఉంచి ఈ క్రింది మంత్రముతో ప్రోక్షించి నివేదన చేయవలెను)
ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్। దేవ సవితః ప్రసువ, సత్యం త్వర్తేన పరిషించామి (అని నీళ్ళు చుట్టూ త్రిప్పవలెను) అమృతమస్తు (అని నీళ్ళు పళ్ళెములో వదలవలెను)

అమృతోపస్తరణమసి (అని చెప్పవలెను) ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణే స్వాహా, ఓం శ్రీ మహాగణాధిపతయే నమః। నివేదయామి (అని నైవేద్య ద్రవ్యమును స్వామికి నివేదన చూపవలెను)

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి, అమృతాపిధానమసి, ఉత్తరాపోశనం సమర్పయామి, హస్తౌ ప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి, శుద్ధాచమనీయం సమర్పయామి (అని ప్రతి మంత్రమునకు నీళ్ళు వదలవలెను)

శ్లో।। పూగీఫలైస్సకర్పూరైర్నాగవల్లీదళైర్యుతం
ముక్తాచూర్ణేన సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం।
శ్రీ మహాగణాధిపతయే నమః తాంబూలం సమర్పయామి
(తాంబూలమును/పుష్పమును ఉంచవలెను)

మం।। గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవింకవీనా ముపమశ్రవస్తమమ్।
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనశ్శృణ్వన్నూతిభి స్సీదసాధనం।।
శ్రీ మహాగణాధిపతయే నమః నీరాజనం సమర్పయామి (కర్పూర హారతి ఇవ్వవలెను)
నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి (ఉదకమును వదలవలెను)

వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ।
అవిఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా।।
శ్రీ మహాగణాధిపతయే నమః దివ్యసువర్ణ మంత్రపుష్పం సమర్పయామి
(అని పువ్వులు, అక్షతలు స్వామి పాదాల వద్ద ఉంచవలెను)

ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి, సర్వోపచార పూజాం సమర్పయామి.
(అని అక్షతలు ఉంచవలెను)

యస్యస్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు,
న్యూనం సంపూర్ణతాం, యాతి సద్యోవందే తమచ్యుతం

శ్లో।। మంత్రహీనం, క్రియాహీనం భక్తిహీనం గణాధిప।
యత్పూజితం మయాదేవ, పరిపూర్ణం, తదస్తుతే।।

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయా చ భగవాన్ సర్వదేవాత్మకః శ్రీ మహాగణాధిపతిః సుప్రీత స్సుప్రసన్నో వరదో భవతు। (అక్షతలు, జలము వదలవలెను)

మమ ఇష్టకామ్యార్థ ఫలసిద్ధిరస్తు. ఉత్తరే శుభకర్మణి నిర్విఘ్నమస్త్వితి భవంతో బ్రువంతు।

ఉత్తరేశుభకర్మణ్యవిఘ్నమస్తు।।

శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసాగృహ్ణామి (అని దేవుని దగ్గరి అక్షతలు, పుష్పమును శిరస్సున ఉంచుకోవలెను)

**పసుపు గణపతి ఉద్వాసన**

శ్లో।। సహస్ర పరమా దేవీ శతమూలా శతాంకురా।
సర్వగ్ం హరతు మే పాపం దూర్వాదుస్స్వప్న నాశనీ।।

మం।। యజ్ఞేన యజ్ఞ మయజంతదేవాః తాని ధర్మాణి ప్రథమాన్యాసన్।
తేహనాకం మహిమానస్సచంతే యత్రపూర్వేసాధ్యాస్సంతి దేవాః।।

శ్రీమహాగణాధిపతిం ఉద్వాసయామి

(అని పసుపు విఘ్నేశ్వరుడిని ఉంచిన తమలపాకు కొంచెం ఉత్తరదిశకు కదిలించవలెను)

క్షేమార్థే పునరాగమనాయ చ।।

ఆవాహనం నజానామి నజానామి విసర్జనం।
పూజాం చైవ నజానామి క్షమ్యతాం చ గణాధిప।।

శ్రీ మహాగణాధిపతి స్సుప్రీత స్సుప్రసన్నోవరదో భవతు

శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసా గృహ్ణామి, యథాస్థానం ప్రవేశయామి

## శ్రీ వరసిద్ధి వినాయకుని పూజ

**కలశారాధనం**

గణాధిపతి పూజాం కృత్వాపునః సంకల్ప్య శ్రీ వర్షేవర్షే ప్రయుక్త వరసిద్ధి వినాయక దేవతా ముద్దిశ్య వరసిద్ధి వినాయక ప్రీత్యర్థం సిద్ధి వినాయక పూజాం కరిష్యే। తదంగ ప్రతిమాశోధనం కరిష్యే। ఆప్యాయస్వేతి ప్రతిమాశోధనం కుర్యాత్, ప్రాణ ప్రతిష్ఠాపూర్వకం, ప్రతిమాం స్థాపయేత్।

**ధ్యానమ్**

శ్లో।। రక్తామ్భోధి స్థపోతోల్లస దరుణ సరోజాధి రూఢా కరాబ్జైః
పాశం కోదణ్డ మిక్షూ, ధ్భవమణిగణ మప్యఙ్కుశం పఞ్చబాణాన్
బిభ్రాణా సృక్కపాలం త్రినయనలసితా పీన వక్షోరుహాఢ్యా
దేవీ బాలార్క వర్ణా భవతు సుఖకరీ ప్రాణశక్తిః పరానః (అని ధ్యానించవలెను)

ఓం।। అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణ మిహ నో ధేహి భోగమ్
జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరన్త మనుమతే మృడయానః స్వస్తి
అమృతం వై ప్రాణా అమృతమాపః ప్రాణానేవ యథాస్థాన ముపహ్వయతే।।

మం॥ గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవింకవీనా ముపమశ్రవస్తమమ్।
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆన శృణ్వ న్నూతిభి స్సీద సాదనమ్॥
స్వామిన్ సర్వ జగన్నాథ యావత్పూజాసానకమ్ తావత్త్వం ప్రీతిభావేన బింబేస్మిన్ సన్నిధింకురు॥

అమృతంవై, ప్రాణామృతమాపః, ప్రాణానేవ యథాస్థాన ముపహ్వాయతే,
ఆవాహితోభవ, స్థాపితోభవ, సుప్రసన్నోభవ, ప్రసీద, ప్రసీద ప్రసీద॥

ఆత్వావహన్తు హరయస్సచేతసశ్శ్వేతైరశ్వై, స్సహకేతుమద్భిః
వాతాజివరైర్బలవద్భిర్మనోజవైరాయాహి శీఘ్రం మమ హవ్యాయ శర్వోమ్॥
(ఈ మంత్రము చెప్పి అక్షతలు పుష్పములు తీసికొని వినాయక ప్రతిమ శిరస్సున ఉంచవలెను)

శ్లో॥ భవసంచిత పాపౌఘ, విధ్వంసన, విచక్షణమ్।
విఘ్నాంధకార భాస్వంతం, విఘ్నరాజ మహంభజే॥

ఏకదంతం, శూర్పకర్ణం, గజవక్త్రం, చతుర్భుజమ్।
పాశాంకుశ ధరన్దేవం, ధ్యాయేత్సిద్ధి వినాయకం॥

ఉత్తమం, గణనాథస్య వ్రతం సంపత్కరం, శుభం।
భక్తాభీష్టప్రదం తస్మా ధ్యాయేత్తం, విఘ్ననాయకమ్॥

ధ్యాయేద్గజాననం, దేవం తప్తకాంచన సన్నిభమ్।
చతుర్భుజం మహాకాయం, సర్వాభరణ భూషితమ్॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః, ధ్యాయామి
(అని పుష్పం దేవుని పాదాలయందు ఉంచవలెను)

శ్లో॥ అత్రాగచ్ఛ జగద్వంద్య, సురరాజార్చితేశ్వర।
అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భ సముద్భవ॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః ఆవాహయామి (అని పుష్పం ఉంచవలెను)

శ్లో॥ మౌక్తికైః, పుష్యరాగైశ్చ, నానారత్న విరాజితమ్
రత్న సింహాసనం, చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః ఆసనం సమర్పయామి (అని పుష్పం ఉంచవలెను)

శ్లో॥ గౌరీపుత్ర నమస్తేస్తు, శంకర ప్రియనందన।
గృహాణార్ఘ్యం, మయాదత్తం, గంధపుష్పాక్షతైర్యుతం॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః అర్ఘ్యం సమర్పయామి (అని నీళ్ళు చల్లవలెను)

శ్లో॥ గజవక్త్ర నమస్తేస్తు, సర్వాభీష్ట ప్రదాయక।
భక్త్యాపాద్యం మయాదత్తం, గృహాణ ద్విరదానన॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః పాద్యం సమర్పయామి (అని నీళ్ళు చల్లవలెను)

శ్లో॥ అనాథనాథ సర్వజ్ఞ, గీర్వాణ వరపూజిత।
గృహాణాచమనం దేవ, తుభ్యం దత్తం మయాప్రభో॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః, ఆచమనీయం సమర్పయామి (అని నీళ్ళు చల్లవలెను)

శ్లో॥ దధిక్షీర సమాయుక్తం ధ్వామజ్యేన సమన్వితమ్।
మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః, మధుపర్కం సమర్పయామి
(ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, చెఱకురసం, తేనెలతో కూడినదే మధుపర్కం)

శ్లో॥ స్నానం పంచామృతైర్దేవ గృహాణ గణనాయక
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ గణపూజిత॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః, పంచామృత స్నానం సమర్పయామి
(అని పంచామృతముచే వినాయక ప్రతిమకు స్నానము చేయించవలెను)
(ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పటికబెల్లం పానకంతో కూడినదే పంచామృతం)

యాః ఫలినీర్యా అఫలా అపుష్పా యాశ్చపుష్పిణీః
బృహస్పతి ప్రసూతాస్తానో ముఞ్చన్త్వగ్ం హసః
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః ఫలోదకేన స్నపయామి
(అని ఫలోదకములు స్నానముగా చల్లవలెను)

ఆపోహిష్ఠా మయోభువః తాన ఊర్జే దధాతన, మహేరణాయ చక్షసే యోవశ్శివతమోరసః। తస్యభాజయతే హనః। ఉశతీరివమాతరః। తస్మా అరంగమామవః, యస్య క్షయాయ జిన్వథ। ఆపో జనయథా చ నః।

శ్లో॥ గంగాది సర్వతీర్థేభ్య, ఆహృతైరమలైర్జలైః।
స్నానం కురుష్వ భగవన్నుమాపుత్ర నమోఽస్తుతే॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి (అని నీళ్ళు చల్లవలెను)

అభివస్త్రాసువసనాన్యర్షాభిధేనూ స్సుదుఘాః పూయమానాః।
అభిచన్ద్రా భర్తవేనో, హిరణ్యాభ్యశ్వాన్ రథినో దేవసోమ॥

రక్తవస్త్రద్వయం చారు, దేవయోగ్యంచ మంగళం
శుభప్రదం గృహాణత్వమ్, లంబోదర హరాత్మజ।
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః వస్త్రయుగ్మం సమర్పయామి (అని వస్త్రము లేక వత్తిపత్తి యివ్వవలెను)

యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్।
ఆయుష్యమగ్ర్యం ప్రతిముఞ్చ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః॥

రాజతం బ్రహ్మసూత్రం చ కాంచనం చోత్తరీయకమ్।
గృహాణ దేవసర్వజ్ఞ। భక్తానామిష్టదాయక॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః యజ్ఞోపవీతం సమర్పయామి
(అని యజ్ఞోపవీతమును ధరింపజేయవలెను)

శ్లో॥ గంధద్వారాం దురాధర్షాం, నిత్యపుష్టాం కరీషిణీం
ఈశ్వరీగ్ం, సర్వభూతానాం, తామిహోపహ్వయేశ్రియమ్॥

శ్లో॥ శ్రీగంధం చందనం దివ్యం, గంధాఢ్యం సుమనోహరం
విలేపనం సురశ్రేష్ఠ, ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః, శ్రీ గంధాన్ సమర్పయామి
(అని గంధమును స్వామికి విలేపన చేయవలెను)

ఆయనేతే పరాయణే దూర్వారోహన్తు పుష్పిణీః।
హ్రదాశ్చ పుణ్డరీకాణి, సముద్రస్య గృహాఇమే॥
అక్షతాన్, ధవళాన్, దివ్యాన్, శాలీయాన్ తండులాన్ శుభాన్।
గృహాణ పరమానంద శంభుపుత్ర నమోస్తుతే॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి (అని అక్షతలు ఉంచవలెను)
శ్లో॥ సుగంధానిచ పుష్పాణి, జాతీకుందముఖాని చ।
ఏకవింశతి పత్రాణి, సంగృహాణ నమోస్తుతే ॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః, పుష్పైః పూజయామి
(అని నానావిధ పుష్పముతో పూజ చేయవలెను)

**అథాంగపూజ**

| | |
|---|---|
| ఓం శ్రీ గణేశాయ నమః పాదౌ పూజయామి | (పాదములు) |
| ఓం శ్రీ ఏకదంతాయ నమః గుల్ఫౌ పూజయామి | (మడిమలు) |
| ఓం శ్రీ శూర్పకర్ణాయ నమః జానునీ పూజయామి | (మోకాళ్ళు) |
| ఓం శ్రీ విఘ్నరాజాయ నమః జంఘే పూజయామి | (పిక్కలు) |
| ఓం శ్రీ ఆఖువాహనాయ నమః ఊరూ పూజయామి | (తొడలు) |
| ఓం శ్రీ హేరమ్బాయ నమః కటిం పూజయామి | (పిఱుదులు) |
| ఓం శ్రీ లంబోదరాయ నమః ఉదరం పూజయామి | (బొజ్జ) |
| ఓం శ్రీ గణనాథాయ నమః నాభిం పూజయామి | (పొక్కిలి) |
| ఓం శ్రీ గణేశాయ నమః హృదయం పూజయామి | (ఱొమ్ము) |
| ఓం శ్రీ స్థూలకర్ణాయ నమః కంఠం పూజయామి | (కంఠము) |
| ఓం శ్రీ స్కందాగ్రజాయ నమః స్కందౌ పూజయామి | (మూపులు) |
| ఓం శ్రీ పాశహస్తాయ నమః హస్తౌ పూజయామి | (చేతులు) |
| ఓం శ్రీ గజవక్త్రాయ నమః వక్త్రం పూజయామి | (ముఖము) |
| ఓం శ్రీ విఘ్నహన్త్రే నమః నేత్రే పూజయామి | (కన్నులు) |

ఓం శ్రీ శూర్పకర్ణాయ నమః కర్ణౌ పూజయామి (చెవులు)

ఓం శ్రీ ఫాలచంద్రాయ నమః లలాటం పూజయామి (నొసలు)

ఓం శ్రీ సర్వేశ్వరాయ నమః శిరః పూజయామి (తల)

ఓం శ్రీ విఘ్నరాజాయ నమః సర్వాంగాణి పూజయామి (అన్ని అంగములు)

**అథ ఏకవింశతి పత్రపూజా** (21 రకాల ఆకులతో పూజ చేయవలెను)

ఓం సుముఖాయ నమః మాచీపత్రం పూజయామి (మాచిపత్రి)

ఓం గణాధిపాయ నమః బృహతీపత్రం పూజయామి (వాకుడు)

ఓం ఉమాధిపాయ నమః బిల్వపత్రం పూజయామి (మారేడు)

ఓం గజాననాయ నమః దూర్వాయుగ్మం పూజయామి (గరిక)

ఓం హరసూనవే నమః దుత్తూర పత్రం పూజయామి (ఉమ్మెత్త)

ఓం లంబోదరాయ నమః బదరీపత్రం పూజయామి (రేగు)

ఓం గుహాగ్రజాయ నమః అపామార్గ పత్రం పూజయామి (ఉత్తరేణి)

ఓం గజకర్ణాయ నమః తులసీపత్రం పూజయామి (తులసి)

ఓం ఏకదంతాయ నమః చూతపత్రం పూజయామి (మామిడి)

ఓం వికటాయ నమః కరవీర పత్రం పూజయామి (గన్నేరు)

ఓం భిన్నదన్తాయ నమః విష్ణుక్రాన్త పత్రం పూజయామి (విష్ణుక్రాంతము)

ఓం వటవే నమః దాడిమీ పత్రం పూజయామి (దానిమ్మ)

ఓం సర్వేశ్వరాయ నమః దేవదారు పత్రం పూజయామి (దేవదారు)

ఓం ఫాలచన్ద్రాయ నమః మరువక పత్రం పూజయామి (మరువము)

ఓం హేరమ్బాయ నమః సిన్దువార పత్రం పూజయామి (వావిలి)

ఓం శూర్పకర్ణాయ నమః జాతీ పత్రం పూజయామి (జాజి)

ఓం సురాగ్రజాయ నమః గణ్డకీ పత్రం పూజయామి (అడవి మొల్ల)

ఓం ఇభవక్త్రాయ నమః శమీపత్రం పూజయామి (జమ్మి)

ఓం వినాయకాయ నమః అశ్వత్థ పత్రం పూజయామి (రావి)

ఓం సురసేవితాయ నమః అర్జున పత్రం పూజయామి (మద్ది)

ఓం కపిలాయ నమః అర్క పత్రం పూజయామి (జిల్లేడు)

ఓం శ్రీ విఘ్నేశ్వరాయ నమః ఏకవింశతి పత్రాణి పూజయామి

**అథ దూర్వాయుగ్మ పూజా** (గరికపోచతో పూజ చేయవలెను)

ఓం గణాధిపాయ నమః దూర్వాయుగ్మం పూజయామి

ఓం ఉమాపుత్రాయ నమః దూర్వాయుగ్మం పూజయామి

| | |
|---|---|
| ఓం ఆఖువాహనాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| ఓం వినాయకాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| ఓం ఈశపుత్రాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| ఓం సర్వసిద్ధి ప్రదాయకాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| ఓం ఏకదంతాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| ఓం ఇభవక్త్రాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| ఓం మూషిక వాహనాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| ఓం కుమార గురవే నమః | దూర్వాయుగ్మం పూజయామి |

**అష్టోత్తర శతనామావళి పూజః** (పుష్పములతో కాని అక్షతలతోగాని పూజ చేయవలెను)

| | | |
|---|---|---|
| ఓం గజాననాయ నమః | ఓం మన్త్రిణే నమః | ఓం అగ్రగణ్యాయ నమః |
| ఓం గణాధ్యక్షాయ నమః | ఓం మఙ్గళస్వరాయ నమః | ఓం అగ్రపూజ్యాయ నమః |
| ఓం విఘ్నరాజాయ నమః | ఓం ప్రమథాయ నమః | ఓం అగ్రగామినే నమః |
| ఓం వినాయకాయ నమః | ఓం ప్రథమాయ నమః | ఓం మన్త్రకృతే నమః |
| ఓం ద్వైమాతురాయ నమః | ఓం ప్రాజ్ఞాయ నమః | ఓం చామీకరప్రభాయ నమః |
| ఓం ద్విముఖాయ నమః | ఓం విఘ్నకర్త్రే నమః | ఓం సర్వస్మై నమః |
| ఓం ప్రముఖాయ నమః | ఓం విఘ్నహన్త్రే నమః | ఓం సర్వోపాస్యాయ నమః |
| ఓం కృతినే నమః | ఓం విశ్వనేత్రే నమః | ఓం సర్వ కర్త్రే నమః |
| ఓం సుప్రదీపాయ నమః | ఓం విరాట్పతయే నమః | ఓం సర్వ నేత్రే నమః |
| ఓం సుఖనిధయే నమః | ఓం శ్రీపతయే నమః | ఓం సర్వ సిద్ధిప్రదాయ నమః |
| ఓం సురాధ్యక్షాయ నమః | ఓం వాక్పతయే నమః | ఓం సర్వసిద్ధయే నమః |
| ఓం సురారిఘ్నాయ నమః | ఓం శృంగారిణే నమః | ఓం పఞ్చహస్తాయ నమః |
| ఓం మహాగణపతయే నమః | ఓం ఆశ్రితవత్సలాయ నమః | ఓం పార్వతీనన్దనాయ నమః |
| ఓం మాన్యాయ నమః | ఓం శివప్రియాయ నమః | ఓం ప్రభవే నమః |
| ఓం మహాకాలాయ నమః | ఓం శీఘ్రకారిణే నమః | ఓం కుమారగురవే నమః |
| ఓం మహాబలాయ నమః | ఓం శాశ్వతాయ నమః | ఓం అక్షోభ్యాయ నమః |
| ఓం హేరమ్బాయ నమః | ఓం బలాయ నమః | ఓం కుంజరాసురభంజనాయ నమః |
| ఓం లమ్బజఠరాయ నమః | ఓం బలోత్థితాయ నమః | ఓం ప్రమోదాయ నమః |
| ఓం హ్రస్వగ్రీవాయ నమః | ఓం భవాత్మజాయ నమః | ఓం మోదకప్రియాయ నమః |
| ఓం మహోదరాయ నమః | ఓం పురాణపురుషాయ నమః | ఓం కాన్తిమతే నమః |
| ఓం మదోత్కటాయ నమః | ఓం పూష్ణే నమః | ఓం ధృతిమతే నమః |
| ఓం మహావీరాయ నమః | ఓం పుష్కరోక్షిప్తవారిణే నమః | ఓం కామినే నమః |

ఓం కపిత్థపనసప్రియాయ నమః
ఓం బ్రహ్మచారిణే నమః
ఓం బ్రహ్మరూపిణే నమః
ఓం బ్రహ్మవిద్యాదిదానభువే నమః
ఓం జిష్ణవే నమః
ఓం విష్ణుప్రియాయ నమః
ఓం భక్తజీవితాయ నమః
ఓం జితమన్మథాయ నమః
ఓం ఐశ్వర్యకారణాయ నమః
ఓం జ్యాయసే నమః
ఓం యక్షకిన్నరసేవితాయ నమః
ఓం గంగాసుతాయ నమః
ఓం గణాధీశాయ నమః
ఓం గమ్భీరనినదాయ నమః
ఓం వటవే నమః
ఓం అభీష్ట వరదాయ నమః
ఓం జ్యోతిషే నమః
ఓం భక్తనిధయే నమః
ఓం భావగమ్యాయ నమః
ఓం మఙ్గళప్రదాయ నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం అప్రాకృతపరాక్రమాయ నమః
ఓం సత్యధర్మిణే నమః
ఓం సఖ్యే నమః
ఓం సరసామ్బునిధయే నమః
ఓం మహేశాయ నమః
ఓం దివ్యాంగాయ నమః
ఓం మణికింకిణిమేఖలాయ నమః
ఓం సమస్త దేవతామూర్తయే నమః
ఓం సహిష్ణవే నమః
ఓం సతతోత్థితాయ నమః
ఓం విఘాతకారిణే నమః
ఓం విష్వగ్దృశే నమః
ఓం విశ్వరక్షాకృతే నమః
ఓం కళ్యాణగురవే నమః
ఓం ఉన్మత్తవేషాయ నమః
ఓం అపరాజితే నమః
ఓం సమస్త జగదాధారాయ నమః
ఓం సర్వైశ్వర్యప్రదాయ నమః
ఓం ఆక్రాంతచిదచిత్ప్రభవే నమః
ఓం శ్రీ విఘ్నేశ్వరాయ నమః

ఓం శ్రీ వరసిద్ధి వినాయకస్వామినే నమః అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి
నానావిధ పరిమళపత్ర పుష్పాణి సమర్పయామి

**ధూపమ్**

ధూరసి ధూర్వ ధూర్వన్తం ధూర్వ తం యోఽస్మాన్
ధూర్వతి తం ధూర్వ యం వయం ధూర్వామః

దశాఙ్గం గుగ్గులోపేతం, సుగంధం చ, మనోహరం
ఉమాసుత నమస్తుభ్యం, గృహాణ వరదోభవ
శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః ధూపమాఘ్రాపయామి
(అని ధూపము వేయవలెను. అగరువత్తులను వెలిగించి ఆ ధూపాన్ని గణపతికి కుడిచేతితో చూపించాలి.)

**దీపమ్**

ఉద్దీప్యస్వజాత వేదోపఘ్నన్ నిరృతిం మమ
పశూగ్ శ్చ మహ్యామావహ జీవనంచ దిశో దశ

మానోహిగ్ం సీ జ్ఞాతవేదో గామశ్వం పురుషమ్ జగత్
అబిభ్రదగ్న ఆగహి శ్రియా మా పరిపాతయ

సాజ్యం త్రివర్తి సంయుక్తం, వహ్నినాద్యోతితం మయా
గృహాణ మఙ్గళం దేవ, ఈశపుత్ర నమోస్తుతే।।

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః దీపం దర్శయామి
(అని త్రివర్తి దీపమును అనగా కైవత్తులు వెలిగించి కుడిచేతితో చూపించాలి)
ధూపదీపానంతరం ఆచమనీయం సమర్పయామి (అని ఉదకమును వదలవలెను)

**నైవేద్యమ్** (ముందుగా నేలపై పసుపునీళ్ళు చల్లి, ముగ్గువేసి దానిపై గణపతికి నివేదించాల్సిన ఫలాలను, పిండివంటలను ఒక పళ్ళెంలో అరటి ఆకువేసి పెట్టి ఉంచాలి)

శ్లో॥ సుగంధాన్ సుకృతాం శ్చైవ, మోదకాన్ ఘృతపాచితాన్।
నైవేద్యం గృహ్యతాం దేవ, చణముద్గైః ప్రకల్పితాన్॥

శ్లో॥ భక్ష్యం భోజ్యం చ లేహ్యం చ, చోష్యం పానీయమేవ చ।
ఇదం గృహాణ నైవేద్యం, మయాదత్తం వినాయక॥

ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్। దేవ సవితః ప్రసువ, సత్యం త్వర్తేన పరిషించామి (అని నీళ్ళు చుట్టూ త్రిప్పవలెను) అమృతమస్తు (అని నీళ్ళు పళ్ళెములో వదలవలెను) అమృతోపస్తరణమసి (అని చెప్పవలెను)

ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణే స్వాహా, ఓం మహాగణాధిపతయే నమః॥ నివేదయామి (అని నైవేద్య ద్రవ్యమును స్వామికి నివేదన చూపవలెను) మధ్యే మధ్యే పానీయం సమర్పయామి. అమృతాపిధానమసి, ఉత్తరాపోశనం సమర్పయామి, హస్తౌ ప్రక్షాళయామి, శుద్ధాచమనీయం సమర్పయామి (అని ప్రతి మంత్రమునకు నీళ్ళు వదలవలెను)

**తాంబూలమ్** (మూడు తమలపాకులు, వక్కలు, అక్షతలు, పుష్పం, ఫలం, సుగంధ ద్రవ్యాలు, దక్షిణతో కలిపి గణపతివద్ద ఉంచాలి)

శ్లో॥ పూగీఫల సమాయుక్తం, నాగవల్లీ దళైర్యుతమ్।
కర్పూరచూర్ణ సంయుక్తం, తాంబూలం ప్రతిగృహ్యతామ్॥

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః తాంబూలం సమర్పయామి
(అని తాంబూలం యివ్వవలెను)
శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః తాంబూలం చర్వణానంతరమ్ శుద్ధ ఆచమనీయం సమర్పయామి

హిరణ్యపాత్రం మధోఃపూర్ణం దధాతి మధవ్యోసానీతి ఏకధా బ్రహ్మణ ఉపహరతి ఏకధైవ యజమాన ఆయుస్తే జో దధాతి॥

శ్లో॥ ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూర శకలైస్తథా
నీరాజనం మయాదత్తం గృహాణ వరదోభవ॥

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః నీరాజనం సమర్పయామి
(హారతి కర్పూరాన్ని వెలిగించి ఆ దీపాన్ని తిప్పుతూ గణపతికి చూపించుతూ కర్పూరహారతి ఇవ్వవలెను)

## మంగళహారతి

శ్రీ శంభు తనయునకు సిద్ధి గణనాథునకు వాసిగల దేవతా వంద్యునకును।
ఆసరస విద్యలకు ఆదిగురువైనట్టి భూసురోత్తమ లోకపూజ్యునకును॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

నేరేడు మారేడు నెలవంక మామిడి దూర్వార చెంగల్వ ఉత్తరేణు।
వేఱువేఱుగదెచ్చి వేడ్కతో పూజింతు పర్వమున దేవ గణపతికి నిపుడు॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

పానకము వడపప్పు పనసమామిడిపండ్లు దానిమ్మ ఖర్జూర ద్రాక్షపండ్లు।
తేనెతోమాగిన తియ్యమామిడిపండ్లు మాకు బుద్ధినిచ్చు గణపతికినిపుడు॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

ఓ బొజ్జ గణపయ్య నీ బంటునేనయ్య ఉండ్రాళ్ళమీదికి దండుపంపు।
కమ్మని నెయ్యియు కడుముద్ద పప్పును బొజ్జనిండగ దినుచు పొరలుకొనుచు॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

వెండి పళ్ళెములోన వేవేల ముత్యాలు కొండలుగ నీలములు కలయబోసి।
మెండుగను హారములు మెడనిండ వేసికొని దండిగా నీకిత్తు ధవళారతి॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

పువ్వులను నినుగొల్తు పుష్పాల నినుగొల్తు గంధాల నినుగొల్తు కస్తూరినీ।
ఎప్పుడూ నినుగొల్తు ఏకచిత్తమ్మున పర్వమున దేవగణపతికినిపుడు॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

ఏకదంతంబును ఎల్లగజవదనంబు బాగయిన తొండంబు వలపుకడుపు।
జోకయిన మూషికము పరకనెక్కాడుచు భవ్యుడగు దేవగణపతికినిపుడు॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

మంగళము మంగళము మార్తాండ తేజునకు మంగళము సర్వజ్ఞ వందితునకు।
మంగళము ముల్లోక మహితసంచారునకు మంగళము దేవగణపతికినిపుడు॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

సిద్ధివిఘ్నేశ్వరా ప్రసిద్ధిగా పూజింతు ఒనరఁగ నిరువది యొక్క పత్రి।
దానిమ్మ మరువమ్ము దర్భవిష్ణుక్రాంతయుమ్మెత్త దూర్వారయుత్తరేణి॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

కలువలు మారేడు గన్నేరు జిల్లేడు దేవకాంచన రేగు దేవదారు।
జాజి బలురక్కసి జమ్మిదాసనపువ్వు గరికి మాచిపత్రి మంచిమొలక॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

అగరు గంధాక్షత ధూప దీపనైవేద్య తాంబూల పుష్పోపహారములును।
భాద్రపద శుద్ధ చవితిని కుడుమలు నానుబాలు ఉండ్రాళ్ళు పప్పు॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

పాయసము జున్ను తేనెయు భక్తిమీర।
కోరి పూజింతు నిన్నెపుడు కోర్కెలలర॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

బంగారు చెంబుతో గంగోదకముదెచ్చి సంగతిగ శిశువునకు జలకమార్చి।
మల్లెపువ్వులు దెచ్చి మురహరిని పూజింతు రంగైన నా ప్రాణలింగమునకు॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

పట్టుచీరలు మంచి పాడిపంటలు గల్గి ఘనముగా కనకములు కరులు హరులు।
యిష్ట సంపదలిచ్చి యేలిన స్వామికి పట్టభద్రుని దేవగణపతికి నిపుడు॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

మల్లెలా మొల్లలా మంచి సంపెంగలా చల్లనైనా గంధసారములను।
ఉల్లమలరగ మంచి ఉత్తమపు పూజలు కొల్లలుగ నేజేతు కోరి విఘ్నేశ॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

దేవాదిదేవునకు దేవతారాధ్యునకు దేవేంద్రవంద్యునకు దేవునకును।
దేవతలు మిముగొల్చి తెలిసి పూజింతురు భవ్యుడగు దేవ గణపతికినిపుడు॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

చెంగల్వ చేమంతి చెలరేగి గన్నేరు తామరలు తంగేడు తరచుగాను।
పుష్పజాతులు తెచ్చి పూజింతు నేనిపుడు బహుబుద్ధి గణపతికి బాగుగాను॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

మారేడు మామిడి మాదీఫలంబులు ఖర్జూర పనసలును కదళికములు।
నేరేడు నెలవంది టెంకాయ తేనియ చాలగా నిచ్చెదరు చనువుతోడ॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

ఓ బొజ్జ గణపతీ ఓర్పుతో రక్షించి కాచి మమ్మేలు మీ కరుణతోను।
మాపాల గలవని మహిమీదనెల్లపుడు కొనియాడుచుందుము కోర్కెదీర॥
...జయమఙ్గళం నిత్యశుభమఙ్గళం

## మంత్రపుష్పమ్

ఓం॥ ధాతా పురస్తాద్యముదాజహార, శక్రః ప్ర విద్వాన్ ప్రదిశశ్చతస్రః।
త మేవం విద్వా నమృత ఇహ భవతి। నాన్యః పంథా అయనాయ విద్యతే॥

సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశమ్భువమ్।
విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం పదమ్॥

విశ్వతః పరమాన్నిత్యం విశ్వం నారాయణగ్ం హరిమ్।
విశ్వ మే వేదం పురుష స్త ద్విశ్వ ముపజీవతి॥
పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివ మచ్యుతమ్।
నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణమ్॥

నారాయణ పరో జ్యోతి రాత్మా నారాయణః పరః।
నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణః పరః॥
నారాయణ పరో ధ్యాతా ధ్యానం నారాయణః పరః।
యచ్చ కించి జ్జగ త్సర్వం దృశ్యతే శ్రూయతేఽపి వా॥
అన్త ర్బహిశ్చ త త్సర్వం వ్యాప్య నారాయణ స్థితః।
అనన్త మవ్యయం కవిగ్ం సముద్రేఽ న్తం విశ్వశమ్భువమ్॥
పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖమ్।
అధో నిష్ట్యా వితస్త్యాన్తే నాభ్యా ముపరి తిష్ఠతి॥
జ్వాలమాలకులం భాతీ విశ్వస్యాయతనం మహత్।
సన్తతగ్ం శిలాభిస్తు లమ్బ త్యాకోశసన్నిభమ్॥
తస్యాన్తే సుషిరగ్ం సూక్ష్మం తస్మి న్త్సర్వం ప్రతిష్ఠితమ్।
తస్య మధ్యే మహా నగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతో ముఖః॥
సోఽగ్రభు గ్విభజ న్తిష్ఠ న్నాహార మజరః కవిః।
తిర్య గూర్ధ్వ మధశ్శాయీ రశ్మ య స్తస్య సన్తతా॥
సన్తాపయతి స్వందేహ మాపాద తలమస్తగః।
తస్య మధ్యే వహ్ని శిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః॥
నీలతోయదమధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా।
నీవారశూకవ త్తన్వీ పీతా భాస్వ త్యణూపమా॥
తస్యా శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః।
స బ్రహ్మ స శివ స్స హరి స్సేన్ద్ర స్సోఽక్షరః పరమ స్స్వరాట్॥

రాజాధిరాజాయ, ప్రసహ్యసాహినే, నమోవయంవైశ్రవణాయ కుర్మహే, సమేకామాన్, కామకామాయ మహ్యం, కామేశ్వరో వైశ్రవణో దదాతు, కుబేరాయ వైశ్రవణాయ, మహారాజాయ నమః।। ఓం తద్బ్రహ్మ, ఓం తద్వాయుః, ఓం తదాత్మా, ఓం తత్సత్యం, ఓం తత్సర్వం, ఓం తత్పురోర్నమః।। అన్తశ్చరతి, భూతేషు గుహాయాం విశ్వమూర్తిషు, త్వం యజ్ఞస్త్వం వషట్కారస్త్వ మిన్ద్రస్త్వగ్ం రుద్రస్త్వం విష్ణుస్త్వం బ్రహ్మత్వం ప్రజాపతిః।। త్వం తదాప ఆపో జ్యోతీ రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్।। ఈశానస్సర్వ విద్యానామీశ్వర స్సర్వభూతానాం బ్రహ్మాధిపతిర్ బ్రహ్మణోధిఽపతిర్, బ్రహ్మ, శివోమే, అస్తు, సదాశివోమ్।। ఏకదంతాయ విద్మహే వక్రతుండాయ ధీమహి తన్నో దన్తీ ప్రచోదయాత్।।

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః వేదోక్త సువర్ణ దివ్య మంత్రపుష్పం సమర్పయామి (అని అక్షతలు, పుష్పములు, కానుకలు స్వామి దగ్గర ఉంచవలెను)

**ఆత్మప్రదక్షిణ నమస్కారమ్**

(పువ్వులు, అక్షతలు తీసుకుని లేచి నిలబడి నమస్కారం చేయాలి. అంతేగాని తనచుట్టూ తాను తిరగకూడదు)

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః
త్రాహిమాం కృపయాదేవ శరణాగత వత్సల
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్కారుణ్యభావేన రక్షరక్ష గజానన
ప్రదక్షిణం కరిష్యామి సతతం మోదకప్రియ
నమస్తే విఘ్నరాజాయ నమస్తే విఘ్ననాశన

శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి

**ప్రార్థన**

నమస్తుభ్యం గణేశాయ నమస్తే విఘ్ననాశన
ఈప్సితం మేవరం దేహి పరత్ర చ పరాంగతిమ్
వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ
నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా

శ్రీ సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామినే నమః ప్రార్థన నమస్కారాన్ సమర్పయామి

**సాష్టాంగ నమస్కారమ్** (భుజం మీది కండువాను నడుముకు చుట్టుకుని సాష్టాంగ నమస్కారం చేయాలి)

ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచసా తథా
పద్భ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామోష్టాంగ ఉచ్యతే

శ్రీ సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామినే నమః సాష్టాంగ నమస్కారాన్ సమర్పయామి

**పునరర్ఘ్యం**

శ్లో॥ అర్ఘ్యం గృహాణ హేరంబ సర్వభద్ర ప్రదాయక
గంధపుష్పాక్షతైర్యుక్తం పాత్రస్థం పాపనాశనమ్

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః అర్ఘ్యం సమర్పయామి

(ఈ శ్లోకమును మూడు పర్యాయములు చెప్పి అక్షతలు, నీళ్ళు పళ్ళెములో వదలవలెను)

శ్రీ సిద్ధి వినాయక స్వామినే నమః ఛత్రమాచ్ఛాదయామి చామరం వీజయామి నృత్యం దర్శయామి గానం శ్రావయామి అశ్వానారోహయామి గజారోహయామి సమస్త రాజోపచార, మంత్రోపచార, భక్త్యోపచార, శక్త్యోపచార పూజాం సమర్పయామి (పుష్పములను/అక్షతలను ఉంచవలెను)

శ్లో॥ యం బ్రహ్మ వేదాంత విదోవదంతి పరం ప్రధానం పురుషంతథాన్యే
విశ్వోద్గతేః కారణమీశ్వరం వా తస్మై నమో విఘ్నవినాయకాయ

శ్లో॥ నమస్తుభ్యం గణేశాయ నమస్తే విఘ్ననాయక
ఈప్సితం మే వరం దేహి పరంతప పరాంగతిం
(అని వినాయకుని ప్రార్థనా నమస్కారము చేయవలెను)

**అపరాధ ప్రార్థన** (రెండు చేతులు జోడించి గణపతికి నమస్కరిస్తూ, చెంపలు వేసుకోవాలి)

అపరాధ సహస్రాణి క్రియం తేహం అహర్నిశమ్
పుత్రోయమితి మాంమత్వా క్షమస్వ గణనాయక
ఆవాహనం నజానామి నజానామి విసర్జనం
పూజాంచైవ నజానామి క్షమ్యతాం గణనాయక

శ్రీ సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామినే నమః అపరాధ నమస్కారాన్ సమర్పయామి

**వాయన దానము** (వాయన దానం ఇచ్చేటప్పుడు ఈ క్రింది శ్లోకమును ఉచ్చరింపవలెను)

శ్లో॥ గణేశః ప్రతిగృహ్ణాతు గణేశో వై దదాతి చ
గణేశస్తారకోద్వాభ్యాం గణేశాయ నమోనమః

(ఈ వాక్యమును చెప్పి వాయనదానం ఇవ్వవలెను. కుడుములు, ఉండ్రాళ్ళు 16 లేక 21 ఇవ్వవలెను)

దేవస్యత్వా సవితుః ప్రసవే
అశ్వినోర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యాం ప్రతిగృహ్ణామి
(అని వాయనము పుచ్చుకొనువారు చెప్పవలెను)

**ప్రతిమా దాన మంత్రం** శ్లో॥ వినాయకస్య ప్రతిమాం వస్త్రయుగ్మ సమన్వితాం
తుభ్యం దాస్యామి విపేంద్రయథోక్త ఫలదోభవ
ప్రసీద దేవదేవేశ ప్రసీద గణనాయక
ప్రదక్షిణం కరోమిత్వాం ఈశపుత్ర నమోஉస్తుతే

(ఈ దానము ఉద్వాసన చేసిన తరువాత బియ్యం, వస్త్రం మొదలగునవి యివ్వవలెను)

**క్షమార్పణ** యస్యస్మృత్యాచనామోక్త్యాతపః పూజా క్రియాదిషు
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందే గణాధిపమ్
మంత్రహీనం, క్రియాహీనం, భక్తిహీనం, గణాధిప
యత్పూజితం, మయాదేవ, పరిపూర్ణం తదస్తుతే

శ్లో॥ అన్యథా శరణం నాస్తి, త్వమేవ శరణం మమ
తస్మాత్కారుణ్యభావేన రక్షరక్ష వినాయక
అనయాపూజయా మహానైవేద్యేన భగవాన్ సర్వాత్మకః
వినాయకః సుప్రీతస్సుప్రసన్నో వరదోభవతు
సర్వం శ్రీ వరసిద్ధి వినాయక దేవతార్పితమస్తు
(అని ఉదకమును పళ్ళెములో వదలవలెను)
గణేశ ప్రసాదం యజమాన శ్శిరసాగృహ్ణాతు
(అని అక్షతలు, పుష్పం శిరస్సున ఉంచుకోవలయును. తరువాత కథ చెప్పుకోవలెను. కథానంతరం కేశవాది నామములతో లఘువుగా పునః పూజ చేయవలెను. ఆ రోజు రాత్రి, మరునాడు ఉదయం పూజచేసి, ఉద్వాసన చేయవలెను)

**శ్రీ వరసిద్ధి వినాయక పూజావిధి సమాప్తం**

*****

## వినాయక వ్రత కథ

(చేతిలో అక్షతలు ఉంచుకొని వ్రతకథ చదవాలి/వినాలి)

సూతమహాముని శౌనకాది మునులకు విఘ్నేశ్వరోత్పత్తియు చంద్రదర్శన దోష కారణంబును తన్నివారణమును చెప్పసాగెను.

పూర్వము గజరూపముగల రాక్షసుడు శివుని గూర్చి ఘోర తపము చేసెను. అతని తపస్సుకు మెచ్చి పరమశివుడు ప్రత్యక్షమై ఏదేని వరము కోరుకొమ్మనెను. గజాసురుడంత పరమేశ్వరుని స్తుతించి "స్వామీ! నీవు ఎల్లప్పుడు నా యుదరమునందే నివసించి ఉండుమని కోరెను. భక్తసులభుండగు పరమశివుడు అతని కోర్కె తీర్చుటకై ఆతని యుదరమున ప్రవేశించి సుఖముగా ఉండెను.

కైలాసమున పార్వతీదేవి పతిజాడ తెలియక పలుతెఱంగుల అన్వేషించి కొంత కాలమునకు తన పతి గజాసుర గర్భస్థుడగుట తెలిసికొని విష్ణుమూర్తిని స్తుతించి తన పతి వృత్తాంతమును తెలిపి "ఓ మహానుభావా! పూర్వము నా పతిని భస్మాసురుని బారి నుండి రక్షించి నా కొసంగినటులనే ఇపుడు కూడా ఏదేని ఉపాయంబుచే రక్షింపుమని వేడుకొనెను. అంతట శ్రీహరి పార్వతిని ఊరడించి పంపివైచెను. పిదప శ్రీహరి, బ్రహ్మాదులను పిలిపించి గజాసుర సంహారమునకై గంగిరెద్దుల మేళమే సరియగునట్టి మార్గమని నిశ్చయించి నందిని గంగిరెద్దుగా అలంకరించి, బ్రహ్మాది దేవతలందరిచే తలా ఒక వాయిద్యమును ధరింపచేసి తానునూ చిఱుగంటలు, సన్నాయియు దాల్చి గజాసురపురమునకేగి మనోహరముగా ఆడించసాగెను. అంత గజాసురుడు అది విని వారిని పిలిపించి తన భవనమునందు ఆడించ నియమించెను. బ్రహ్మాది దేవతలు వాయిద్య విశేషములను వాయింపగ జగన్నాటక సూత్రధారియగు శ్రీహరి గంగిరెద్దును చిత్రవిచిత్రముగా ఆడించసాగెను. గజాసురుడు అది చూసి పరమసంతుష్టుడై "మీకేమి కావలయునో కోరుకొనుడు ఇచ్చెద"ననెను. శ్రీహరి అంత "ఇది పరమశివుని వాహనమగు నంది, శివుని కనుగొనుటకై వచ్చెను కావున శివునొసంగు"మనెను. గజాసురుడా మాటకు నివ్వెరపడి అతనిని రాక్షసాంతకుడగు శ్రీహరియని తలచి నా శిరమును త్రిలోకపూజ్య మొనరించి నా చర్మమును నీవే

ధరింపుమనెను". అలా ప్రార్థించి హరికి తన అంగీకారమును తెల్పెను. అంత విష్ణుమూర్తి నందిని ప్రేరేపించెను. నంది తన శృంగములచే గజాసురుని ఉదరమును చీల్చి సంహరించ మహేశ్వరుడు గజాసుర గర్భము నుండి బహిర్గతుడై విష్ణుమూర్తిని స్తుతించెను. అంత విష్ణువు—"దుష్టాత్ములకిట్టి వరములీయవలదు. ఇచ్చినచో పాములకు పాలు పోసినటులయగును" అని ఉపదేశించి బ్రహ్మాది దేవతలను వీడ్కొలిపి తాను వైకుంఠమునకేగెను. అంత పరమేశ్వరుడునూ నందివాహనుడై త్వరితగతిన కైలాసమున జనెను.

**వినాయకోత్పత్తి**

కైలాసమున పార్వతీదేవి దేవాదుల వలన భర్త రాకను విని సంతోషమున అభ్యంగన స్నానమాచరించుచూ నలుగుపిండితో ఒక బాలుని చేసి ప్రాణముపోసి సింహద్వారమున కాపుంచెను. స్నానానంతరము పార్వతీదేవి సర్వాభరణభూషితురాలై పతి ఆగమనమునకై నిరీక్షించుచుండెను. అంత పరమశివుడు వచ్చి నందినారోహించి లోనికి పోబోవ సింహద్వారమునందున్న బాలకుడు అడ్డగింప రోషావేశమున ఆ బాలునిని తన త్రిశూలముచే కంఠము దునిమి లోనికి వెళ్ళెను.

అంత పార్వతీదేవి భర్తను గాంచి ఎదురేగి అర్ఘ్యపాద్యాదులతో పూజించెను. వారిఱువురు పరమానందమున ప్రియసంభాషణలు సారించుచుండ ద్వారమందలి బాలుని ప్రసంగము వచ్చెను. అంత పరమేశ్వరుడు తానొనరించిన పనికి చింతించి తాను తెచ్చిన గజాసురశిరంబును ఆ బాలుని మొండెమునకు అతికించి ప్రాణము ఒసంగి "గజాననుడు" అని నామం ఒసగెను. అతనిని పుత్ర ప్రేమంబున ఉమామహేశ్వరులు పెంచుకొనుచుండిరి. గజాననుడు తల్లితండ్రులను పరమభక్తితో సేవించుచుండెను. ఇతడు సులభముగా ఎక్కి తిరుగుటకు అనిందుడు అను ఒక మూషికమును వాహనముగా చేసికొనెను. కొంత కాలమునకు పార్వతీపరమేశ్వరులకు కుమారస్వామి జనియించెను. అతడు మహాబలశాలి. అతని వాహనము నెమలి. అతడు దేవతల సేనానాయకుడై ప్రఖ్యాతి గాంచెను.

**విఘ్నేశ్వరాధిపత్యము**

ఒకనాడు దేవతలు, మునులు, మానవులు పరమేశ్వరుని సేవించి తమకు విఘ్నములకు అధిపతని ఇమ్మని కోరిరి. గజాననుడు తాను జ్యేష్ఠుడు కావున తనకు ఆధిపత్యమును ఒసంగుమనీ గజాననుడు మఱుగుజ్జుడు, అనర్హుడు, అసమర్థుడు కావున ఆధిపత్యమును తనకు ఒసంగుమని కుమారస్వామియూ తండ్రిని వేడుకొనిరి.

అంత మహేశ్వరుడు కుమారులను ఉద్దేశించి మీలో ఎవరు ముల్లోకములందలి పుణ్యతీర్థములందు స్నానమాచరించి ముందుగా నన్ను చేరుదురో వారికి ఆధిపత్యమును ఇచ్చెదను అనెను. అంత కుమారస్వామి తన నెమలి వాహనమును అధిరోహించి వాయువేగమున బయలు వెడలెను. దానిని చూచి గజాననుడు ఖిన్నవదనుడై తండ్రిని సమీపించి ప్రణమిల్లి "అయ్యా! తమరు నా అసమర్థతను ఎఱింగి ఉండి కూడా ఇట్లు ఆనతీయ తగునా? మీ పాద సేవకుడును, నాయందు అనుగ్రహించి తగు ఉపాయమును తెల్పి రక్షించండి" అని ప్రార్థించెను. అంత మహేశ్వరుడు దయాళుడై "సకృన్నారాయణే త్యుక్త్వా పుమాన్కల్ప

శతత్రయం గంగాది సర్వతీర్థేషు స్నాతోభవతి పుత్రక, కుమారా! ఒక్కసారి నారాయణ మంత్రమును జపించిన మాత్రమున మూడు వందల కల్పంబులు పుణ్యనదులలో స్నానమాచరించిన వాడగుదువు" అని సక్రమముగా నారాయణ మంత్రమును ఉపదేశించెను. దానిని గజాననుడు అత్యంత భక్తితో జపించుచు కైలాసమునందే వసించెను.

ఆ మహా మంత్ర ప్రభావమున అంతకు పూర్వము గంగానదికి స్నానమాడనేగిన కుమారస్వామికి గజాననుడు నదియందు స్నానమాచరించి ఎదురుగా వచ్చుచున్నట్లు కన్పింప అతడు మూడు కోట్ల ఏబది లక్షల నదులలోనుకూడా ఇటులనే చూచి ఆశ్చర్యపడుచూ కైలాసమునకేగి తండ్రికి నమస్కరించి అచట గజాననుని గావించి తన బలము నిందించుకొని "తండ్రీ! అన్నగారి మహిమ తెలియక అటులంటిని నన్ను క్షమింపుము. ఈ ఆధిపత్యమును అన్నగారికే ఇమ్మని ప్రార్థించెను".

మహేశ్వరుడు అంత భాద్రపద శుద్ధ చవితి తిథియందు గజాననునకు విఘ్నాధిపత్యమును ఒసంగెను. ఆ దినమున సర్వదేశీయులు విఘ్నేశ్వరునకు తమ శక్తి కొలది కుడుములు, అపూపములు మున్నగు పిండివంటలు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పానకము, వడపప్పు మున్నగునవి సమర్పించి పూజింప విఘ్నేశ్వరుడు, సంతుష్టితో వానిని తాను ఆరగించి, కొన్ని వాహనమునకు ఇచ్చి మరికొన్ని చేత ధరించి మెల్లగ సూర్యాస్తసమయమునకు కైలాసమునకేగి తల్లిదండ్రులకు ప్రణమిల్లబోవ ఉదరము భూమికానిన చేతులు అందవయ్యె. బలవంతముగా చేతులానింప చరణములాకాశము చూచె, ఇట్లు దండ ప్రణామము చేయగడుంగడు శ్రమ చెందుచుండ పరమశివుని శిరమునందలి చంద్రుడు గణపతిని చూచి వికటముగా నవ్వెను. అంత రాజదృష్టి సోకిన రాళ్లు కూడా నుగ్గునను సామెత నిజమై విఘ్నేశ్వరుని ఉదరము పగిలి అందలి కుడుములు అచట ఎల్లెడలను ద్రొల్లెను. అతడు మృతుడయ్యెను.

అంత పార్వతీదేవి శోకించుచూ చంద్రుని చూచి "పాపాత్మా! నీ దృష్టి తగిలి నా కుమారుడు మరణించెను గాన నిను చూచినవారు పాపాత్ములై నీలాపనిందలు పొందుదురుగాక" అని శపించెను.

**ఋషిపత్నులకు నీలాపనింద కలుగుట**

ఆ సమయమున సప్తమహర్షులు యజ్ఞము చేయుచూ తమ భార్యలతో అగ్నికి ప్రదక్షిణము చేయుచుండిరి. అగ్నిదేవుడు ఋషిపత్నులను మోహించి శాపభయమున అశక్తితో క్షీణించుచుండ అది అగ్నిభార్య అగు స్వాహాదేవి గ్రహించి అరుంధతి రూపముదక్క మిగిలిన ఋషిపత్నుల రూపములు తానే దాల్చి పతికి ప్రియము చేసెను. ఇది గమనించిన మహర్షులు అగ్నిదేవునితో ఉన్నవారు తమ భార్యలే అని శంకించి వారిని పరిత్యజించిరి. పార్వతీదేవి శాపానంతరము ఋషిపత్నులు చంద్రుని చూచుట వలననే వారికిట్టి నీలాపనింద కలిగినది.

మునులు, దేవతలు, ఋషిపత్నుల ఆపదలను పరమేష్ఠికి తెల్పగా అతండు సర్వజ్ఞుడగుట చేత అగ్నిహోత్రుని భార్య స్వాహాదేవియే ఋషిపత్నుల రూపములు ధరించుటను తెలిపి సప్తఋషులను సమాధానపరచి వారితో కూడి బ్రహ్మ కైలాసమున కేతెంచెను. ఉమామహేశ్వరులను సేవించి, మృతుడై ఉన్న విఘ్నేశ్వరునిని బ్రతికించెను. అంత దేవాదులు "పార్వతీదేవీ! నీవు ఇచ్చిన శాపవశమున

లోకములకెల్ల కీడు వాటిల్లెను. కావున దానిని ఉపసంహరింపుమని ప్రార్థించిరి. అంత పార్వతీదేవి సంతుష్టాంతరంగియై "ఏ రోజైతే విఘ్నేశ్వరుని చూచి చంద్రుడు నవ్వెనో ఆ ఒక్కరోజు రాత్రి చంద్రునిని చూడరాదు" అని శాపావకాశమును ఒసంగెను. బ్రహ్మాదులంత సంతసమున తమ గృహంబులకేగి భాద్రపద శుద్ధ చవితినాడు మాత్రము చంద్రుని చూడక జాగరూకతతో సుఖంబున ఉండిరి. ఇట్లు కొంతకాలము గడిచెను.

**శమంతకోపాఖ్యానము**

ద్వాపరయుగమున ద్వారాకావాసి శ్రీకృష్ణపరమాత్మునిని నారదుడు దర్శించి స్తుతించుచూ ప్రియసంభాషణ జరుపుచూ "స్వామీ! సాయం సమయమాయెను. ఈనాడు విఘ్నేశ్వర చతుర్థిగాన పార్వతీశాపముచే చంద్రునిని చూడరాదు. కాన నిజగృహమునకేగెద శలవిం"డనెను. అంతట పూర్వవృత్తాంతమంతయూ విన్న శ్రీకృష్ణుడు ఆనాటి రాత్రి చంద్రునెవ్వరూ చూడరాదని ద్వారకయందు చాటింపించెను. నాటి రాత్రి క్షీరప్రియుడగుటంచేసి శ్రీకృష్ణుడు గోష్ఠమునకు పోయి పాలుపిదుకుచూ పాలలో చంద్రుని ప్రతిబింబమును గాంచి "ఆహా! ఇక నాకెట్టి అపనింద రానున్నదో అని సంశయమొందెను. కొన్నాళ్ళకు సత్రాజిత్తు సూర్యవరమున శ్యమంతకమణిని సంపాదించెను. ద్వారకకు శ్రీకృష్ణ దర్శనార్థముబోయెను. శ్రీకృష్ణుడు అతిథి సత్కారానంతరము ఆ మణిని నాకిమ్మని అడిగెను. అంత సత్రాజిత్తు ఇది దినమునకు ఎనిమిది బారువుల బంగారము ఇచ్చునట్టిది. ఏ ఆప్తునకైనా సరే ఇవ్వను" అనెను. పిదప ఒకనాడు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడా శ్యమంతకమణిని కంఠమున ధరించి వేటకు అడవికి పోయెను. అట ఒక సింహము అతని కంఠమందలి ఆ మణిని చూచి మాంసఖండమని భ్రమించి అతనిని చంపి ఆ మణిని గొనిపోవ, దారియందు ఒక భల్లూకము ఆ సింహమును జంపి మణిని తీసుకొనిపోయి తాను వసించు కొండబిలమందు తొట్టియందు పరుండియున్న తన కుమార్తె జాంబవతికి ఆటవస్తువుగా ఇచ్చెను. మరునాడు సత్రాజిత్తు, తమ్ముని మరణవార్త విని "శ్రీకృష్ణుడు మణిని ఇవ్వనందుకు తన సోదరుని చంపి మణిని అపహరించె" అని చాటెను. అది విని శ్రీకృష్ణుడు నాడు క్షీరమున చంద్రబింబదర్శన దోషఫలంబని తలంచి దానిని నివారించుకొనుటకు బంధుమిత్రాదులతో అరణ్యము చేరి వెతకగా ఒకచోట ప్రసేనుని కళేబరము కనిపించెను. పిదప సింగపు కాలిజాడలనూ భల్లూక చరణవిన్యాసంబును గాంచెను. ఆ దారిని బట్టి పోనుపోను ఒక పర్వత గుహద్వారమున ప్రవేశించి పరివారమును ప్రవేశ ద్వారమున ఉంచి గుహలోనికి పోయి శ్రీకృష్ణుడు ఆ శ్యమంతకమణిని చూచి అచటనుండి దానిని చేతపుచ్చుకొని వచ్చుచున్నంత ఉయ్యాలలోని బాలిక రోదించసాగెను. వింత మనిషి వచ్చెయని పెద్దగా కేకలు వేయసాగెను.

అంత జాంబవంతుడు కోపావేశమున అచ్చటకేతెంచి శ్రీకృష్ణునిపై పడి అరచుచు నఖంబుల గ్రుచ్చుచూ క్రింద పడతోసి రాళ్ళచేత, వృక్షములచేతను ముష్టిఘాతములచేతను ఎడతెరిపిలేకుండా రాత్రింబవళ్ళు ఇరువది ఎనిమిది రోజులు యుద్ధము సాగించెను. జాంబవంతుడు క్షీణబలుడై భీతిల్లెను. తన బలమును హరింప చేసిన ఇతడు రావణ సంహారియగు శ్రీరామచంద్రునిగా భావించి అంజలి ఘటించి

"దేవాది దేవా! ఆర్తజనపోషా!! భక్తజనరక్షా!!! నిన్ను త్రేతాయుగమున రావణాది దుష్టరాక్షస సంహారణార్ధమై అవతరించి భక్తజనులను పాలించిన శ్రీరామచంద్రునిగా ఎఱింగితిని. అపుడు నాయందలి వాత్సల్యమున మీరు వరము కోరుమనిరి. నా బుద్ధిమాంద్యముచే మీతో ద్వంద్వ యుద్ధంబు చేయకోరుకొంటిని. కాలాంతరమున అది జరుగునని సెలవిచ్చితిరి. అది మొదలు నీ నామస్మరణ చేయచూ అనేక యుగములు గడుపుచూ ఇట ఉండ తాము నా నివాసమునకు వచ్చి నా కోరిక తీర్చిరి. నా శరీరము శిథిలంబయ్యె. నా అపరాధములను మన్నించి నన్ను కాపాడుము" అనుచు భీతిచే ప్రార్థించెను. అంతట శ్రీకృష్ణుడు దయాళుడై జాంబవంతుని శరీరమంతయు తన హస్తముతో నిమిరి భయమును ఆపి ఇట్లనెను. "భల్లుకేశ్వరా! శ్మమంతకమణిని అపహరించినట్లు నాపై ఆరోపింపబడ్డ నిందను పోగొట్టుకొనుటకై ఈ శ్యమంతకమణిని సాధించుకొనుటకు ఇదంతా జరిగినది". అంతట జాంబవంతుడు మణితో తన కుమార్తె జాంబవంతిని శ్రీకృష్ణునకు కానుకగా ఇచ్చెను. తన ఆలస్యమునకు పరితపించి బంధుమిత్రులతోనూ, కన్యారత్నముతోను, మణితోను శ్రీకృష్ణుడు ద్వారక చేరి యావత్ వృత్తాంతమును తెలిపి శమంతకమణిని సత్రాజిత్తునకు ఇచ్చెను. అంత సత్రాజిత్తు ఇది విని అయ్యో లేనిపోని నిందను మోపినందులకు ప్రీతిగా మణితోబాటు తన కుమార్తె సత్యభామను కూడా కానుకగా శ్రీకృష్ణునికి అర్పించెను. శ్రీకృష్ణుడు సత్యభామను స్వీకరించి మణిని తిరిగి సత్రాజిత్తునకు ఇచ్చివేసెను. ఒక శుభ ముహూర్తమున శ్రీకృష్ణుడు జాంబవతి, సత్యభామలిఉవురినీ పరిణయమాడెను. అచటికి వచ్చిన మునులు, దేవాదులు శ్రీకృష్ణుని స్తుతించి "మీరు సమర్ధులు కావున నీలాపనిందలును ఆపుకుంటిరి. మాకేమిగతి" అని ప్రార్ధింప శ్రీకృష్ణుడు దయాళుడై భాద్రపద శుద్ధ చవితినాడు గణపతిని యథావిధి పూజించి ఈ శ్యమంతకమణి కథను విని అక్షతలు శిరమున దాల్చువారు ప్రమాదవశమున చంద్రదర్శనమయిననూ నీలాపనిందనొందకుందురు గాక" అని ఆనతీయ, దేవాదులు సంతసించి తమ నివాసములకు పోయి, ప్రతి సంవత్సరము దేవతలు మున్నగువారు తమతమ శక్త్యానుసారము భాద్రపద శుద్ధ చవితినాడు గణపతిని పూజించి అభీష్టసిద్ధిగాంచుచు సుఖముగా ఉండిరి. శాపమోక్ష ప్రకారంబు ఈ కథ ఆసాంతం వరకు శౌనకాది మునులకు వినిపించి వీడ్కొని సూతుడు నిజాశ్రమమున కరిగెను.

**వినాయకవ్రతమహిమ**

మనస్సున తలచిన కార్యములన్నియూ వినాయక వ్రతము చేయుటచే సిద్ధించుటగావున గణేశుడు సిద్ధివినాయకుడని ప్రసిద్ధి నొందెను. విద్యారంభకాలమున పూజించిన యెడల విద్యలాభము కలుగును. పుత్రార్ధకాముకులు పుత్రార్ధములను బడయుదురు. కన్య పూజించినచో చక్కని భర్తనూ, ముత్తైదువ పూజించినచో నిత్యసౌభాగ్యమునూ పొందుదురు. విధవ పూజించెనేని ఇకముందు జన్మలందునూ వైధవ్యమును పొందదు. కావున బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులు యథావిధిగా ఈ వ్రతం ఆచరించిన శ్రీ గణపతి అనుగ్రహమున సకలైశ్వర్యములు పొంది సుఖముగా ఉందురుగాక.

శ్రీవరసిద్ధి వినాయక వ్రత కథ సమాప్తం

**మఙ్గళ మహత్**

(చేతిలోని అక్షతలు కొన్ని వరసిద్ధి వినాయకుడి మీద వేసి, మిగతా తమతమ శిరస్సులమీద వేసుకోవాలి)

వినాయక చవితి రోజున చంద్రదర్శన దోషమును పోగొట్టుకొనుటకు ఈ క్రింది శ్లోకమును జపించవలెనని "ధర్మసింధువు" నందు ఆదేశము కలదు.

శ్లో॥ సింహః ప్రసేన మవధీత్ సింహో జాంబవతాహతః
సుకుమారక మరోదీః తవ హ్యేష శమంతకః

కం॥ సత్రాజిత్తు నిశాచర
శత్రునకుంగీడు సేసి సద్వినయముతోఁ
బుత్రి శమంతకమణియును
మైత్రిం గొని తెచ్చియిచ్చె, మనుజాధీశా

కం॥ ఘనుఁడు భగవంతుడీశ్వరుఁ
డనఘుఁడు మణిదెచ్చియిచ్చినట్టి కథనమున్
వినినఁ బఠించినఁదలచినఁ జనులకు
దుర్యశముఁబాప సంఘము దలఁగున్ (భాగవతము)

**ఉద్వాసన చెప్పి కదిలించే మంత్రం**

**యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః తాని ధర్మాణి ప్రథమాన్యాసన్**
**తేహనాకం, మహిమానస్సచంతే, యత్రపూర్వే సాధ్యాస్సంతిదేవాః॥**

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, యథాస్థానం ప్రవేశయామి, పునరాగమనాయచ॥
హరిః ఓం తత్సత్ శ్రీకృష్ణార్పణమస్తు, శ్రీ పరబ్రహ్మార్పణమస్తు
(అని స్వామిని కదిలించి స్వామిపైన ఉన్న పుష్పములను వాసన చూచి స్వామి హృదయములో ప్రవేశించినట్లు భావించవలెను)

**స్వస్తిప్రజాభ్యః పరిపాలయన్తాం న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః।**
**గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం లోకాస్సమస్తాః సుఖినోభవన్తు॥**
**ఓం తత్ సత్**

**పద్యములు**

చ॥ తొండమునేకదంతమున దోరపు బొజ్జయు వామహస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జురూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీ తనయ యోయి గణాధిప నీకు మ్రొక్కెదన్॥

చ॥ తొలుతన విఘ్నమస్తనుచు ధూర్జటి నందన నీకు మ్రొక్కెదన్
ఫలితము సేయుమయ్య నిను ప్రార్థన చేసెద నేకదంత నా
వలవలి చేతి ఘంటమున వాక్కున నెప్పుడు బాయకుండు మీ
తలపున నిన్ను వెడెదను దైవగణాధిప! లోకనాయకా!

కం॥ తలచితినే గణనాథుని! తలచితినే విఘ్నపతిని దలచిన పనిగా
దలచితినే హేరంబుని! దలచిన పనిగా నా విఘ్నములు తొలగుట కొఱకున్

కం అటుకులు కొబ్బరి పలుకులు! చిటిబెల్లము నానుబ్రాలు చెఱకురసంబున్
నిటలాక్షు నగ్రసుతునకు! పటుతరముగ విందు చేతు ప్రార్థింతు మదిన్

## శ్రీ గణేశ పంచరత్న స్తోత్రమ్

ముదాకరాత్తమోదకం సదావిముక్తి సాధకం
కళాధరావతంసకం విలాసిలోక రక్షకమ్ ।
అనాయకైక నాయకం వినాశితేభదైత్యకం
నతాశుభాశునాశకం నమామి తం వినాయకమ్॥

నతేతరాతి భీకరం నవోదితార్క భాస్వరం
నమత్సురారి నిర్జరం నతాధికాపదుద్ధరమ్।
సురేశ్వరం నిధీశ్వరం గజేశ్వరం గణేశ్వరం
మహేశ్వరం తమాశ్రయే పరాత్పరం నిరన్తరమ్॥

సమస్తలోకశంకరం నిరస్తదైత్యకుంజరం
దరేతరోదరం వరం వరేభవక్త్ర మక్షరమ్।
కృపాకరం క్షమాకరం ముదాకరం యశస్కరం
మనస్కరం నమస్కృతం నమస్కరోమి భాస్వరమ్॥

అకించనార్తిమార్జనం చిరంతనోక్తి భాజనం
పురారిపూర్వనందనం సురారిగర్వచర్వణమ్।
ప్రపంచనాశభీషణం ధనంజయాది భూషణం
కపోలదానవారణం భజే పురాణ వారణమ్॥

నితాన్త కాన్తి దన్త కాన్తిమన్తకాన్త కాత్మజం
అచిన్త్య రూపమంత హీనమంతరాయ కృన్తనమ్।
హృదన్తరే నిరన్తరం వసన్తమేవ యోగినాం
తమేకదన్త మేవ తం విచిన్తయామి సంతతమ్॥

ఫలశ్రుతి:
మహాగణేశ పంచరత్నమాదరేణ యోఽన్వహం
ప్రజల్పతి ప్రదోషతకే హృదిస్మరన్ గణేశరమ్।
అరోగతామదోషతాం సుసాహితీం సుపుత్రతాం
సమాహితాయు రష్టభూతి మభ్యుపైతిసోఽచిరాత్॥

ఇతి శ్రీ శంకరాచార్య విరచితం గణేశ పంచరత్నం సంపూర్ణం.

## షోడశ గణపతులు

| | | | |
|---|---|---|---|
| బ్రహ్మ గణపతి | మహాగణపతి | త్రిముఖి గణపతి | ఉచ్ఛిష్ట గణపతి |
| విఘ్న గణపతి | తాండవ గణపతి | యోగ గణపతి | వీర గణపతి |
| హేరంబ గణపతి | దుండీ గణపతి | వల్లభ గణపతి | విజయ గణపతి |
| లక్ష్మీ గణపతి | ద్విముఖి గణపతి | హరిద్రా గణపతి | సిద్ధ గణపతి |

## సంకటనాశన గణేశస్తోత్రమ్

నారద ఉవాచ:
ప్రణమ్య శిరసా దేవం, గౌరీపుత్రం వినాయకమ్।
భక్తావాసం స్మరేన్నిత్యం, ఆయుష్కామార్థసిద్ధయే॥

ప్రథమం వక్రతుణ్డం చ, ఏకదన్తం ద్వితీయకమ్।
తృతీయం కృష్ణపింగాక్షం, గజవక్త్రం చతుర్థకమ్॥

లంబోదరం పంచమం చ, షష్ఠం వికటమేవ చ।
సప్తమం విఘ్నరాజం చ, ధూమ్రవర్ణం తథాష్టమమ్॥

నవమం ఫాలచంద్రఞ్చ, దశమం తు వినాయకమ్।
ఏకాదశం గణపతిం, ద్వాదశం తు గజాననమ్॥

ద్వాదశైతాని నామాని, త్రిసంధ్యం యః పఠేన్నరః।
న చ విఘ్నభయం తస్య, సర్వసిద్ధికరం పరమ్॥

విద్యార్థీ లభతే విద్యాం, ధనార్థీ లభతే ధనమ్।
పుత్రార్థీ లభతే పుత్రాన్, మోక్షార్థీ లభతే గతిమ్॥

జపేత్ గణపతిస్తోత్రం, షడ్భిర్మాసైః ఫలం లభేత్।
సంవత్సరేణ సిద్ధిం చ, లభతే నాత్ర సంశయః॥

అష్టభ్యో బ్రాహ్మణేభ్యశ్చ, లిఖిత్వా యః సమర్పయేత్।
తస్య విద్యా భవేత్సర్వా, గణేశస్య ప్రసాదతః॥

ఇతి శ్రీ నారదపురాణే సంకటనాశన గణేశస్తోత్రం సంపూర్ణమ్.

## గణనాయకాష్టకమ్

ఏకదంతం మహాకాయం, తప్తకాంచనసన్నిభమ్
లంబోదరం విశాలాక్షం, వందేహం గణనాయకమ్

మౌంజీ కృష్ణాజినధరం, నాగయజ్ఞోపవీతినమ్
బాలేందుశకలం మౌళౌ, వందేహం గణనాయకమ్

చిత్రరత్న విచిత్రాంగం, చిత్రమాలా విభూషితమ్
కామరూపధరం దేవం, వందేహం గణనాయకమ్

గజవక్త్రం సురశ్రేష్ఠం, కర్ణచామర భూషితమ్
పాశాంకుశధరం దేవం, వందేహం గణనాయకమ్

మూషికోత్తమమారుహ్య దేవాసురమహాహవే
యోద్ధుకామం మహావీరం వందేహం గణనాయకమ్

యక్షకిన్నర గంధర్వ, సిద్ధ విద్యాధరైస్సదా
స్తూయమానం మహాబాహుం వందేహం గణనాయకమ్

అంబికాహృదయానందం, మాతృభిఃపరివేష్ఠితమ్
భక్తప్రియం మదోన్మత్తం, వందేహం గణనాయకమ్

సర్వవిఘ్నహరం దేవం, సర్వవిఘ్నవివర్జితమ్
సర్వసిద్ధి ప్రదాతారం, వందేహం గణనాయకమ్

గణాష్టకమిదం పుణ్యం, యః పఠేత్ సతతం నరః
సిద్ధ్యంతి సర్వకార్యాణీ విద్యావాన్ ధనవాన్ భవేత్

ఇతి శ్రీ గణనాయకాష్టకమ్

## శ్రీ విఘ్నేశ్వర అష్టోత్తర శతనామ స్తోత్రమ్

శ్లో॥ వినాయకో విఘ్నరాజో గౌరీపుత్రో గణేశ్వరః
స్కన్దాగ్రజో వ్యయః పూతో దక్షో ధ్యక్షో ద్విజప్రియః

శ్లో॥ అగ్ని గర్భచ్చిదిన్ద్ర శ్రీప్రదో వాణీప్రదో వ్యయః
సర్వసిద్ధి ప్రదశ్శర్వ తనయ శ్శర్వరీప్రియః

శ్లో॥ సర్వాత్మక సృష్టికర్తా దేవో నేకార్చితశ్శివః
శుద్ధో బుద్ధిప్రియశ్శాన్తో బ్రహ్మచారీ గజాననః

శ్లో॥ ద్వైమాత్రేయో మునిస్తుత్యో భక్తవిఘ్న వినాశనః
ఏకదన్త శ్చతుర్బాహుశ్చతురశ్శక్తి సంయుతః

శ్లో॥ లమ్బోదర శూర్పకర్ణో హరిర్బ్రహ్మ విదుత్తమః
కాలోగ్రహపతిః కామీ సోమసూర్యాగ్నిలోచనః

శ్లో॥ పాశాంకుశధరశ్చణ్డో గుణాతీతో నిరంజనః
అకల్మషస్స్వయం సిద్ధః సిద్ధార్చిత పదాంబుజ

శ్లో॥ బీజపూర ఫలాసక్తో వరదశ్శాశ్వతః కృతీ
ద్విజప్రియో వీతభయోగదీ చక్రీక్షుచాపధృత్

శ్లో॥ శ్రీదోజ ఉత్పలకరః శ్రీపతి స్తుతి హర్షితః
కులాద్రిభేత్తా జటిలః కలికల్మష నాశనః

శ్లో॥ చంద్ర చూడామణిః కాన్తః పాపహారీ సమాహితః
ఆశ్రిత శ్రీ కరస్సౌమ్యో భక్త వాంఛిత దాయకః

శ్లో॥ శాన్తః కైవల్యసఖదః సచ్చిదానన్ద విగ్రహః
జ్ఞానీ దయాయుతో దాన్తో బ్రహ్మద్వేష వివర్జితం

శ్లో॥ ప్రమత్త దైత్యభయదః శ్రీకంఠో విబుధేశ్వరః

రమార్చితో విధిర్నాగరాజ యజ్ఞోపవీతవాన్

శ్లో।। స్థూలకంఠః స్వయంకర్తా సామఘోషప్రియః పరః
స్థూలతుణ్డో గ్రణీర్ధీరో వాగీశస్సిద్ధిదాయకః

శ్లో।। దూర్వా బిల్వప్రియో వ్యక్తమూర్తి రద్భుతమూర్తి మాన్
శైలేంద్ర తనుజోత్సుంగ ఖేలనోత్సుకమానసః

శ్లో।। స్వలావణ్య సుధాసార జితమన్మథ విగ్రహః
సమస్త జగదాధారో మాయీ మూషికవాహనః

శ్లో।। హృష్టస్తుష్టః ప్రసన్నాత్మా సర్వసిద్ధి ప్రదాయకః
అష్టోత్తర శతేనైవం నామ్నాం విఘ్నేశ్వరం విభుమ్

శ్లో।। తుష్టావ శంకరః పుత్రం త్రిపురం హన్తుముద్యతః
యః పూజయేదనేనైవ భక్త్యా సిద్ధి వినాయకమ్

శ్లో।। దూర్వాదళైః బిల్వపత్రైః పుష్పైర్వా చన్దనాక్షతైః
సర్వాన్కామానవాప్నోతి సర్వవిఘ్నైః ప్రముచ్యతే

శ్లో।। చంద్ర చూడామణిః కాన్తః పాపహారీ సమాహితః
ఆశ్రిత శ్రీ కరస్సౌమ్యో భక్త వాంఛిత దాయకః

ఇతి శ్రీ భవిష్యోత్తరపురాణే
శ్రీ విఘ్నశ్వర అష్టోత్తర శతనామ స్తోత్రమ్ సంపూర్ణం

## గణపతి మఙ్గళ స్తోత్ర

గజాననాయ గాంగేయ సహజాయ సదాత్మనే
గౌరీప్రియ తనూజాయ గణేశాయాస్తు మఙ్గళమ్

నాగయజ్ఞోపవీతాయ నతవిఘ్న వినాశినే
నన్ద్యాది గణనాథాయ నాయకాయాస్తు మఙ్గళమ్

ఇభవక్త్రాయ చన్ద్రాది వందితాయ చిదాత్మనే
ఈశాన ప్రేమపాత్రాయ చేష్టదాయాస్తు మఙ్గళమ్

సుముఖాయ సుశుండాగ్రాత్ క్షిప్తామృత ఘటాయ చ
సురబృంద నిషేవ్యాయ సుఖదాయాస్తు మఙ్గళమ్

చతుర్భుజాయ చంద్రార్థవిలసన్ మస్తకాయ చ
చరణావనతానంత–తారణాయాస్తు మఙ్గళమ్

వక్రతుండాయ వటవే వన్యాయ వరదాయ చ
విరూపాక్ష సుతాయాస్తు విఘ్ననాశాయ మఙ్గళమ్

ప్రమోదా మోదరూపాయ సిద్ధి విజ్ఞాన రూపిణే
ప్రకృష్ట పాపనాశాయ ఫలదాయాస్తు మఙ్గళమ్

మంగళం గణనాథాయ, మంగళం హరసూనవే
మంగళం విఘ్నరాజాయ విఘ్నహర్త్రేస్తు మఙ్గళమ్

శ్లోకాష్టకమిదం పుణ్యం మంగళప్రద మాదరాత్
పఠితవ్యం ప్రయత్నేన సర్వవిఘ్న నివృత్తయే

## గణేశ కవచమ్

ఏషోతి చపలో దైత్యాన్ బాల్యేపి నాశయత్యహో।
అగ్రే కిం కర్మ కర్తేతి న జానే మునిసత్తమ।।

దైత్యా నానావిధా దుష్టాస్సాధు దేవద్రుహ ఖలాః।
అతోస్య కంఠే కించిత్త్వం రక్షాం సంబద్ధుమర్హసి।।

ధ్యాయేత్ సింహగతం వినాయకమముం దిగ్బాహు మాద్యే యుగే
త్రేతాయాం తు మయూర వాహనమముం షడ్బాహుకం సిద్ధిదమ్।
ద్వాపరేతు గజాననం యుగభుజం రక్తాంగరాగం విభుమ్ తుర్యే
తు ద్విభుజం సితాంగరుచిరం సర్వార్థదం సర్వదా।।

వినాయక శ్శిఖాంపాతు పరమాత్మా పరాత్పరః
అతిసుందర కాయస్తు మస్తకం సుమహోత్కటః।।

లలాటం కశ్యపః పాతు భ్రూయుగం తు మహోదరః
నయనే బాలచంద్రస్తు గజాస్యస్త్వష్ఠ పల్లవౌ।।

జిహ్వాం పాతు గజక్రీడశ్చుబుకం గిరిజాసుతః
వాచం వినాయకః పాతు దంతాన్ రక్షతు దుర్ముఖః।।

శ్రవణౌ పాశపాణిస్తు నాసికాం చింతితార్థదః
గణేశస్తు ముఖం పాతు కంఠం పాతు గణాధిపః।।

స్కంధౌ పాతు గజస్కంధః స్తనే విఘ్న వినాశనః
హృదయం గణనాథస్తు హేరంబో జఠరం మహాన్।।

ధరాధరః పాతు పార్శ్వౌ పృష్ఠం విఘ్న హరశ్శుభః
లింగం గుహ్యం సదా పాతు వక్రతుండో మహాబలః।।

గజక్రీడో జాను జంఘో ఊరూ మంగళకీర్తిమాన్
ఏకదంతో మహాబుద్ధిః పాదౌ గుల్ఫౌ సదావతు।।

క్షిప్ర ప్రసాదనో బాహూ పాణీ ఆశాప్రపూరకః
అంగుళీశ్చ నఖాన్ పాతు పద్మహస్తో రినాశనః।।

సర్వాంగాని మయూరేశో విశ్వవ్యాపీ సదావతు

అనుక్తమపి యత్ స్థానం ధూమకేతుః సదావతు॥

ఆమోదస్త్వగ్రతః పాతు ప్రమోదః పృష్ఠతోవతు
ప్రాచ్యాం రక్షతు బుద్ధీశ ఆగ్నేయ్యాం సిద్ధిదాయకః॥

దక్షిణస్యాముమాపుత్రో నైఋత్యాం తు గణేశ్వరః
ప్రతీచ్యాం విఘ్నహర్తా వాయవ్యాం గజకర్ణకః॥

కౌబేర్యాం నిధిపః పాయాదీశాన్యామీశనందనః
దివావ్యాదేకదంత స్తు రాత్రౌ సంధ్యాసు విఘ్నహృత్।

రాక్షసాసుర బేతాళ గ్రహ భూత పిశాచతః
పాశాంకుశధరః పాతు రజస్సత్త్వతమస్స్మృతీః॥

జ్ఞానం ధర్మం చ లక్ష్మీంచ లజ్జాం కీర్తిం తథా కులమ్
వపుర్ధనం చ ధాన్యం చ గృహం దారాస్సుతాన్సఖీన్॥

సర్వాయుధ ధరః పౌత్రాన్ మయూరేశో వతాత్ సదా
కపిలో జానుకం పాతు గశాశ్వాన్ వికటోవతు॥

భూర్జపత్రే లిఖిత్వేదం యః కంఠే ధారయేత్ సుధీః
న భయం జాయతే తస్య యక్ష రక్షః పిశాచతః॥

త్రిసంధ్యం జపతే యస్తు వజ్రసార తనుర్భవేత్
యాత్రాకాలే పఠేద్యస్తు నిర్విఘ్నేన ఫలం లభేత్॥

యుద్ధకాలే పఠేద్యస్తు విజయం చాప్నుయాద్ధ్రువమ్
మారణోచ్చాటనాకర్ష స్తంభ మోహన కర్మణి॥

సప్తవారం జపేదేతద్దినానామేకవింశతిః
తత్తత్ఫలమవాప్నోతి సాధకో నాత్ర సంశయః॥

ఏకవింశతివారం చ పఠేత్తావద్దినాని యః
కారాగృహగతం సద్యో రాజ్ఞావధ్యం చ మోచయ్యేత్॥

రాజదర్శన వేళాయాం పఠేదేతత్ త్రివారతః
స రాజానం వశం నీత్వా ప్రకృతీశ్చ సభాం జయేత్॥

ఇదం గణేశకవచం కశ్యపేన సమీరితమ్।
ముద్గలాయ చ తే నాథ మాండవ్యాయ మహర్షయే॥

మహ్యం స ప్రాహ కృపయా కవచం సర్వ సిద్ధిదమ్।

న దేయం భక్తిహీనాయ దేయం శ్రద్ధావతే శుభమ్॥

అనేనాస్య కృతా రక్షా న బాధాస్య భవేత్ క్వచిత్।
రాక్షసాసుర బేతాళ దైత్య దానవ సంభవా॥

॥ఇతి శ్రీ గణేశపురాణే శ్రీ గణేశ కవచం సంపూర్ణమ్॥

## ఋణహర గణేశ స్తోత్రమ్

సిందూరవర్ణం ద్విభుజం గణేశం లంబోదరం పద్మదళే నివిష్టం
బ్రహ్మాది దేవైః పరిసేవ్యమానం సిద్ధైర్యుతం తం ప్రణమామి దేవం

సృష్ట్యాదౌ బ్రహ్మణాసమ్యక్ పూజితః ఫలసిద్ధయే
సదైవ పార్వతీపుత్రః ఋణనాశం కరోతుమే

త్రిపురస్య వధాత్పూర్వం శంభునాసమ్య గర్చితః
సదైవ పార్వతీపుత్రః ఋణనాశం కరోతుమే

మహిషస్య వధేదేవ్యాగణనాథః ప్రపూజితః
సదైవ పార్వతీపుత్రః ఋణనాశం కరోతుమే

తారకస్య వధాత్పూర్వం కుమారేణ ప్రపూజితః
సదైవ పార్వతీపుత్రః ఋణనాశం కరోతుమే

భాస్కరేణ గణేశోహి పూజితశ్చ విశుద్ధయే
సదైవ పార్వతీపుత్రః ఋణనాశం కరోతుమే

శశినా కాంతి వృద్ధ్యర్థం పూజితో గణనాయకః
సదైవ పార్వతీపుత్రః ఋణనాశం కరోతుమే

పాలనాయ చతపసాం విశ్వామిత్రేణ పూజితః
సదైవ పార్వతీపుత్రః ఋణనాశం కరోతుమే

ఇదం త్వృణహరం స్తోత్రం తీవ్ర దారిద్ర్యనాశనం
ఏకవారం పఠేన్నిత్యం వర్షమేకం సమాహితః

దారిద్ర్యం దారుణం త్య క్త్వా కుబేర సమతాం వ్రజేత్

## గణేశాష్టకం

యతో నంతశక్తే రనంతాశ్చ జీవా యతో నిర్గుణా దప్రమేయా గుణాస్తే ।
యతో భాతిసర్వం త్రిధా బేధ భిన్నం సదా తం గణేశం నమామో భజామః ॥1॥

యతశ్చావిరాసీజ్జగత్సర్వమే తత్తథా – బ్జాసనో విశ్వగో విశ్వగోప్తా।
తథేంద్రాదయో దేవసంఘా మనుష్యాః సదా తం గణేశం నమామో భజామః ॥2॥

యతో వహ్నిభానూ భవో భూర్జలం చ యతః సాగరాశ్చంద్రమా వ్యోమ వాయుః।
యతః స్థావరా జంగమావృక్ష సంఘాః సదా తం గణేశం నమామో భజామః ॥3॥

యతో దానవాః కిన్నరా యక్ష సంఘా యతశ్చారణా వారణాః శ్వాపదాశ్చ।
యతః పక్షికీటా యతో వీరుధశ్చ సదా తం గణేశం నమామో భజామః ॥4॥

యతో బుద్ధిరజ్ఞాననాశో ముముక్షోర్యతః సంపదో భక్త సంతోషికాః స్యుః।
యతో విఘ్ననాశో యతః కార్యసిద్ధిః సదా తం గణేశం నమామో భజామః ॥5॥

యతః పుత్రసంపద్యతో వాంఛితార్థో యతో భక్త విఘ్నాస్తథా నేకరూపాః।
యతః శోకమోహౌ యతః కామ ఏవ సదా తం గణేశం నమామో భజామః ॥6॥

యతో నంతశక్తి స్స శేషో బభూవ ధరాధారణే నేకరూపే చ శక్తః।
యతో నేకధా స్వర్గలోకా హి నానా సదా తం గణేశం నమామో భజామః ॥7॥

యతో వేద వాచో వికుంఠా మనోభిః సదా నేతి నేతీతి యత్తాగృణంతి।
పరబ్రహ్మరూపం చిదానంద భూతం సదా తం గణేశం నమామో భజామః ॥8॥

శ్రీ గణేశ ఉవాచ:
పునరూచే గణాధిశః స్తోత్రమేతత్ప ఠేన్నరః।
త్రిసంధ్యం త్రిదినం తస్య సర్వకార్యం భవిష్యతి॥

యో జపే దష్టదివసం శ్లోకాష్టకమిదం శుభమ్।
అష్టవారం చతుర్థ్యాం తుసో ష్టసిద్ధి రవాప్నుయాత్।

యః పఠేన్మాస మాత్రం తు దశవారం దినేదినే।
స మోచ యే ద్బంధగతం రాజవధ్యం న సంశయః।

విద్యాకామో లభేద్విద్యామ్ పుత్రార్థీపుత్ర మాప్నుయాత్।
వాంఛితాల్లభతే సర్వానేక వింశతి వారతః॥

యో జపేత్పరయా భక్త్యా గజానన పరో నరః।
ఏవముక్త్వా తతో దేవశ్చాంతర్ధానం గతః ప్రభుః॥

ఇతి శ్రీ గణేశ పురాణే ఉపాసనా శ్రీ గణేశాష్టకం సంపూర్ణమ్.

## విఘ్నేశ్వర దండకము

శ్రీ పార్వతీపుత్ర, లోకత్రయీస్తోత్ర, సత్పుణ్యచారిత్ర, భద్రేభవక్త్రా మహాకాయ, కాత్యాయనీ నాథ సంజాత స్వామీ, శివాసిద్ధి విఘ్నేశ, నీ పాదపద్మంబులన్, నీదు కంఠంబు, నీ బొజ్జ నీ మోము నీ మౌళి బాలేందు ఖండంబు, నీ నాల్గు హస్తంబులు న్నీకరాళంబు, నీ పెద్ద వక్త్రంబు, దంతంబు నీపాద హస్తంబు లంబోదరంబున్ సదా మూషకాశ్వంబు, నీ మందహాసంబు, నీ చిన్న తొండంబు, నీ గుజ్జురూపంబు, నీ శూర్పకర్ణంబు, నీ నాగ యజ్ఞోపవీతంబు నీ భవ్య రూపంబు దర్శించి హర్షించి సంప్రీతి మ్రొక్కంగ శ్రీగంధమున్ గుంకుమంబక్షతల్జాజులున్ చంపకంబుల్ తగన్ మల్లెలున్మొల్ల లున్మంచి చేమంతులున్ దెల్లగన్నేరులన్ మంకెనల్ పొన్నలన్ పువ్వులన్మంచి దూర్వంబులన్దెంచి శాస్త్రోక్తరీతిన్ సమర్పించి సాష్టాంగముంజేసి విఘ్నేశ్వరా నీకు టెంకాయ పొన్నంటి పండ్లున్ మణిన్మంచివౌనిక్షుఖండంబులున్ రేగుబండ్లప్పడాల్ వడల్ వేయి బూరెల్ మరిన్ గోధుమప్పంబులున్వడల్ పునుగులు న్బూరెలున్ న్గారెలున్ చొక్కమౌ చల్మిడిన్ బెల్లమున్ దేనెయుంజున్ను బాలాజ్యమున్నాను బియ్యంబు నామ్రంబు బిల్వంబు మేల్ బంగరున్ బళ్ళెమందుంచి నైవేద్య మొంబంచ నీరాజనంబున్ నమస్కారముల్ చేసి విఘ్నేశ్వరా నిన్ను బూజింపకేయన్య దైవంబుల బ్రార్థనల్చేయుటల్ కాంచనం బొల్లకే యిను దాగోరు చందంబుగాదే మహాదేవ యోభక్తమందార యోసుందరాకార యో భాగ్య గంభీర యో దేవ చూడామణీ లోక రక్షామణీ బంధు చింతామణీ స్వామీ నిన్నెంచ, నేనెంత నీ దాస దాసాది దాసుండ శ్రీ దొంత రాజన్వయుండ రామాభిధానుండ నన్నిపుడు చేపట్టి సుశ్రేయునింజేసి శ్రీమంతుగన్బూచి హృత్పద్మ సింహాసనారూఢత న్నిల్పి కాపాడుటే కాదు నిన్గొల్చి ప్రార్థించు భక్తాళికిన్ కొంగు బంగారమై కంటికిన్ రెప్పవై బుద్ధియు న్విద్యయున్పాడియున్ బుత్రపౌత్రాభివృద్ధిన్ దగన్గల్ గజేసి పోషించు మంటిన్ గృపన్ గావుమంటిన్ మహాత్మాయివే వందనంబుల్ శ్రీ గణేశా నమస్తే నమస్తే నమస్తే నమః

★★★★★

## గణేశ మహిమ్న స్తోత్రమ్

అనిర్వాచ్యం రూపం స్తవన నికరో యత్ర గళితః తథా వక్ష్యే స్తోత్రం ప్రథమ పురుషస్యాత్ర మహతః
యతో జాతం విశ్వస్థితిమపి సదా యత్ర విలయః సకీదృగ్గీర్వాణః సునిగమ నుతః శ్రీగణపతిః
గకారో హేరంబః సగుణ ఇతి పుం నిర్గుణమయో ద్విధాప్యేకోజాతః ప్రకృతి పురుషో బ్రహ్మ హి గణః
స చేశశ్చోత్పత్తి స్థితి లయ కరోయం ప్రమథకో యతోభూతం భవ్యం భవతి పతిరీశో గణపతిః
గకారః కంఠోర్ధ్వం గజముఖసమో మర్త్యసదృశో ణకారః కంఠాధో జఠర సదృశాకార ఇత చ
అధోభావః కట్యాం చరణ ఇతి హేశోస్య చ తనుః విభాతీత్థం నామ త్రిభువన సమం భూ ర్భువ స్సువః
గణాధ్యక్షో జ్యేష్ఠః కపిల అపరో మంగళనిధిః దయాళుఃహేరంబో వరద ఇతి చింతామణి రజః
వరానీశో దుంఢిర్గజవదన నామా శివసుతో మయూరేశో గౌరీతనయ ఇతి నామాని పఠతి
మహేశోయం విష్ణుః స కవి రవిరిందుః కమలజః క్షితి స్తోయం వహ్నిః శ్వసన ఇతి ఖం త్వద్రిరుదధిః
కుజస్తారః శుక్రో పురురుడు బుధోగుశ్చ ధనదో యమః పాశీ కావ్యః శనిరఖిల రూపో గణపతిః
ముఖం వహ్నిః పాదౌ హరిరపి విధాతా ప్రజననం రవిర్నేత్రే చంద్రో హృదయ మపి కామోస్య మదనః
కరౌ శక్రః కట్యామవనిరుదరం భాతి దశనం గణేశస్యాసన్ వై క్రతుమయ వపు శ్చైవ సకలమ్
సితే భాద్రే మాసే ప్రతిశరది మధ్యాహ్న సమయే మృదో మూర్తిం కృత్వా గణపతితిథౌ దుంఢి సదృశీమ్
సమర్చత్యుత్సాహః ప్రభవతి మహాన్ సర్వసదనే విలోక్యానందస్తాం ప్రభవతి నృణాం విస్మయ ఇతి
గణేశదేవస్య మాహాత్మ్యమేతద్యః శ్రావయేద్వాపి పఠేచ్చ తస్య
క్లేశా లయం యాంతి లభేచ్చ శీఘ్రం శ్రీపుత్ర విద్యార్థ గృహం చ ముక్తిమ్

ఇతి శ్రీ గణేశ మహిమ్న స్తోత్రమ్

# వినాయక పూజలో ఉపయోగించే పత్రాలు వాటి విశేషాలు

**జిల్లేడు**: చర్మవ్యాధులు, కోరింత దగ్గు, సెగ్గడ్డలు, కీళ్లనొప్పులు, చెవిపోటు, దంతశూల, విరేచనాలు, తిమ్మిర్లు, బోదకాలు తగ్గించడానికి ఉపయోగపడతాయి.

**ఉమ్మెత్త**: సెగ్గడ్డలు, స్థనవాపు, చర్మవ్యాధులు, పేను కొరుకుడు, శరీర నొప్పులు, శ్వాసకోశ వ్యాధులు, ఋతు వ్యాధుల నివారణకుపయోగపడుతుంది.

**గరిక**: గాయాలు, చర్మవ్యాధులు, దద్దుర్లు, మూత్రంలో మంట, ముక్కు ఉదర సంబంధ వ్యాధులు, ఆర్మమొలల నివారణకుపయోగపడుతుంది.

**మరువం**: జీర్ణశక్తి ఆకలి పెంపొందడానికి జుట్టు రాలడం, చర్మవ్యాధులు తగ్గించేందుకు ఉపయోగపడుతుంది.

**వావిలి**: జ్వరం, తలనొప్పి, కీళ్లనొప్పులు, గాయాలు, చెవిపోటు, చర్మవ్యాధులు, మూర్ఛవ్యాధి, ప్రసవం తర్వాత వచ్చే యిబ్బందులు దూరం చేస్తుంది.

**రావి ఆకు**: మలబద్ధం, కామెర్లు, వాంతులు, మూత్రవ్యాధులు, జ్వరాలు, నోటిపూత, చర్మవ్యాధులు నివారించడానికి, జీర్ణశక్తి మరియు జ్ఞాపక శక్తి పెంపొందడానికి ఉపయోగ పడుతుంది.

**దేవకాంచనం**: మూర్ఛవ్యాధి, కఫం, పొట్ట సంబంధ వ్యాధులు, నులిపురుగు నివారణకు ఉపయోగపడుతుంది. దీని ఆకులు ఆహారంగా కూడా ఉపయోగిస్తారు.

**జాజి ఆకు**: వాతనొప్పులు, జీర్ణాశయ వ్యాధులు, మలాశయం వ్యాధులు, నోటిపూత, దుర్వాసన, కామెర్లు, చర్మవ్యాధులు తగ్గించడానికి వాడతారు.

**ఉత్తరేణి**: దంతధావనకు, పిప్పి పన్ను, చెవిపోటు, రక్తం కారడం, ఆర్మమొలలు, గడ్డలు, అతి ఆకలి, జ్వరం, మూత్రపిండాలలో రాళ్లు తగ్గించదానికి ఉప్కరిస్తుంది.

**దానిమ్మ**: విరేచనాలు, అతిసారం, దగ్గు, కామెర్లు, ఆర్మమొలలు, ముక్కు నుంచి రక్తం కారడం, కండ్లకలకలు, గొంతునొప్పి, చర్మవ్యాధులు తగ్గించడానికి ఉపయోగకరం

**తులసి**: దగ్గు, జలుబు, జ్వరం చెవిపోటు, పన్ను నొప్పి, తుమ్ములు, చుండ్రు, అతిసారం తగ్గించడానికుపయోగపడుతుంది. సౌందర్య, వ్యాధినిరోధకశక్తి పెంపునకు వాడతారు.

**మామిడాకు**: రక్త విరేచనాలు, చర్మవ్యాధులు, ఇంటిలోకి క్రిమి కీటకాల నివారణకు ఉపయోగ పడుతుంది.

**గన్నేరు**: కణతులు, తేలుకాటు, విషకీటకాల కాటు, దురద, కళ్లు చర్మ వ్యాధుల నియంత్రణకు ప్రయోజనకారి.

**విష్ణుకాంత**: జ్వరం, కఫం, పడిశం, దగ్గు, ఉబ్బశం తగ్గించడానికి జ్ఞాపక శక్తి పెంపొందడానికి వాడొచ్చు.

**తెల్లమద్ది**: చర్మ వ్యాధులు, కీళ్లనొప్పులు, మలాశయ దోషాలు, గుండె జబ్బుల నివారణకు ఉపయోగపడుతుంది.

**మాచి**: దద్దుర్లు, తలనొప్పి, వాత నొప్పులు, కళ్లు చర్మ సంబంధ వ్యాధులు నయం చేస్తుంది.

**వాకుడాకు**: దగ్గు, జలుబు, జ్వరం అజీర్ణం నేత్ర మూత్ర వ్యాధులు నయం చేయడానికి, దంతధావనానికి వాడతారు.

**మారేడు**: జిగట విరేచనాలు, జ్వరం, మధుమేహం, కామెర్లు, నేత్రవ్యాధులు, శరీర దుర్గంధం తగ్గించడానికి ఉపయోగం

**రేగు**: జీర్ణకోశ, రక్త సంబంధ, చిన్న పిల్లల వ్యాధుల నివారణకు, రోగ నిరోధక శక్తి పెంపుదలకు ఉపయుక్తం.

**దేవదారు**: అజీర్తి, పొట్ట సంబంధ వ్యాధులు, చర్మ వ్యాధులు, కంటి సంబంధ బాధలను తగ్గించడానికి వాడతారు.

**జమ్మి ఆకు**: కఫం, మూల వ్యాధి, కుష్టువ్యాధి, అతిసారం, దంత వ్యాధులు నివారించడనికి ఎంతో ప్రయోజనకారి.



## వినాయకుడి కళ్యాణం

వినాయకుడి వివాహం గురించి పౌరాణిక గాథ క్లుప్తంగా. ప్రళయవేళ శ్రీ మహావిష్ణువు నాభినుంచి వచ్చిన తామరపువ్వుపై బ్రహ్మ ఆవిర్భవించాడు. ప్రళయానంతరం విష్ణువు మేల్కొని జీవసృష్టి కార్యకలాపాన్ని ఆరంభించమని బ్రహ్మను ఆదేశించాడు. బ్రహ్మ సృష్టిని ఆరంభించాడు. కానీ అంతా వక్రంగా ఉంది. అప్పటికీ ఎన్నో కల్పాలలో సృష్ఠులు చేస్తూ వస్తున్న బ్రహ్మకు ఈ పరిణామం ఆశ్చర్యం కలిగించింది. ఆలోచనలో పడ్డాడు. అప్పుడు నారదుడు కార్యారంభానికి ముందు వినాయకపూజ చేయనందువలనే ఈ వైకల్పికము వచ్చినదని గణేశార్చనం చేయమని బ్రహ్మకు సంబోధించాడు. అంతట బ్రహ్మ వినాయకునికై కఠోర తపస్సు చేశాడు. ప్రత్యక్షమైన వినాయకుడు బ్రహ్మ అంతర్యాన్ని గ్రహించి జ్ఞానం, క్రియలనే శక్తులను ఉపాసించమని బోధించాడు. బ్రహ్మ ఆ ఉపాసన చేయగా ఆ రెండు శక్తులు సిద్ధి, బుద్ధి అనే రూపాలతో ప్రత్యక్షమయ్యాయి. బ్రహ్మ కోరిక మేరకు వారిరువురూ ఆయన కుమార్తెలుగా జన్మించారు. ఆ తరువాత బ్రహ్మ చేసిన సృష్టి సక్రమముగా కొనసాగింది. సిద్ధిబుద్ధులు యౌవనవతులయ్యారు. వారి వివాహం చేయాలని బ్రహ్మ సంకల్పించారు. ఈలోగా నారదుడు కథ నడిపి సిద్ధిబుద్ధులు గణేశుని కోరుతున్నారని ఆయనకు తెలియజేశాడు. వినాయకుడు కూడా అంగీకరించాడు. తరువాత గణేశుడు మిమ్మల్ని కోరుతున్నాడని వారిద్దరికీ చెప్పాడు. బ్రహ్మ సమక్షంలో వినాయకుడికి పెళ్ళి జరిగింది. నూతన వధూవరులను ఆశీర్వదించి నారదుడు వినాయకునివైపు ఆశ్చర్యంగా చూశాడు. అతని ఆంతర్యాన్ని గ్రహించిన వినాయకుడు నారదా! మా మధ్య కలహం వస్తుందని నీవు భావించావు. ఈ సిద్ధి బుద్ధి ఎవరోకారు, నా అంతరంగిక శక్తులైన జ్ఞానం, క్రియ. అందుకే మేము మళ్ళీ ఒకటయ్యాం. నీ కలహ చింతన లోకోపకార కారకమైనది. భవిష్యత్ మానవుడు సిద్ధి బుద్ధి సమేతుడైన నన్ను ఆరాధిస్తే వారికి సమస్త విఘ్నాలు తొలగి సుఖశాంతులు పొందుతారని చెప్పాడు. ఇది వినాయకుడి వివాహ కథ ఆంతర్యం. ఈయనకు క్షేముడు, లాభుడు అని యిరువురు కుమారులు. అందువలనేమో ఈయనని ఆరాధించడం వలన క్షేమం, లాభం కలుగతాయని ప్రతీతి.

★★★★★

# విశ్వనాయక – వినాయక

– డా॥ బాచంపల్లి సంతోషకుమార శాస్త్రి
శృంగేరీ శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు
sastry.puranam@gmail.com

భారతీయ ధర్మంలో అనాదిగా ప్రకృతిని ఆరాధించడం ఉంది. ప్రకృతిలో జరిగే మార్పులే మనకు పండుగల రూపంలో కనిపిస్తున్నాయి. భద్రమైన పదం భాద్రపదం. భాద్రపద మాసంలో శుక్లపక్ష చతురధిని గణపతి చతుర్థి అని విశేషమైన ఉత్సవాన్ని భారతీయులు దేశం మొత్తం జరుపుకుంటారు. దేవతా స్వరూపాలలో తొలిపూజలు అందుకునే దైవం గణపతి. సకల శుభకార్యాలు గణపతి ప్రార్థనతో ప్రారంభమవుతాయి.

ఇంకా విశేషం ఏమిటంటే సంగీతం, శాస్త్రం, నాట్యం, వ్యాపారం, విద్య మొదలైనవి మొదలుపెట్టినా విఘ్నేశ ప్రార్థనతోనే ప్రారంభం కావటం సంప్రదాయం. సకల విఘ్న నివారణార్థం మహాగణపతిని పూజించి ఆయన అనుగ్రంతో కార్యాలు సిద్ధింప చేసుకుంటారు. ఆదిశంకరులు హిందూ ధర్మంలో ప్రతీవారు 'పంచయతన పూజ'ను విధిగా ఆచరించాలని ఆదేశించారు. ఈ పంచాయతనంలో ఆదిత్యం, గణేశం, మహేశం, శక్తిం, విష్ణుం అని గణపతిని కూడా ఒక భాగం చేశారు. ఎందుకంటే, పంచ భూతాలలో ఒక్కొక్క తత్త్వానికి ఒక్కొక్క దేవతా స్వరూప ఆరాధనగా శ్రీ మహాగణపతిని పృధివితత్త్వమునకు ప్రతీకగా భావిస్తారు. సర్వజీవకోటి పృదివీ తత్త్వం నుండి ఆవిర్భవించింది.

*'యే ప్రకృత్యాదయో జడా జీవాశ్చగణ్యన్తే*
*సంఖ్యాయనత్ తేషామీశ స్వామీ పాలకో గణేశః'*

ప్రకృతిలోని చరాచరాత్మక సృష్టి యావత్తు ఉన్నట్లు గణిపంబడి, ఎవరిచేత పాలింపబడుతుందో ఆయన్ని **'గణపతి'** అంటారు. భాద్రపదమాసంలో శుక్ల పక్ష చతుర్థి రోజున గణపతి అతరించినట్లు శివపురాణంలో ఉంది. ప్రకృతిలో ఆ రోజు ఖగోళాన్ని గమనిస్తే మనకు ఈ విషయంల బోధపడుతుంది. భాద్రపద మాసంలో శుద్ధ చవితి రోజు సూర్యోదయానికి పూర్వం తూర్పు దిక్కులో మూషిక రూపంలోన, దానిపై ఏనుగు ఆకారంలోను నక్షత్రాలు ఉదయిస్తాయి. చంద్రుడు ఆ రోజు 'హస్తా' నక్షత్రంలో ఉంటాడు. 'హస్త' నక్షత్రాధిపతి సూర్యుడు. సూర్యకాంతి కారణంగా ఆకాశంలో ఏనుగు ఆకారం ఏర్పడి గణపతిగా ఆరాధించం ప్రారంభంమైందని, కాబట్టి ఆ చవితికి 'వినాయక చవితి' అనే పేరు చవ్చినట్లు ఖగోళ శాస్త్రజ్ఞులు అంటారు.

మంత్ర శాస్త్రంలో నర, జంతు రూపాలు కలిసిన మూర్తి ఉపాసనం తొందరగా ఫలించును అని ఉంది. నర, గజ స్వరూపముల సమ్మేళనమే గణపతి స్వరూపం. సమాధి స్థితిలో యోగీశ్వరులు ఏ పరమాత్మను పొందుతారో దానిని 'గ' అంటారు. బింబానికి ప్రతిబింబంలాగ కార్యకారణ స్వరూప ప్రణవాత్మక ప్రపంచం దేనిలో ఉత్పన్నమవుతుందో దానిని 'జ' అంటారు. అనగా పరబ్రహ్మ శబ్దవాచ్యుడిగా, గజముఖుడిగా శాస్త్రం గణపతిని వర్ణించింది. 'గ' అనే అక్షరానికి ఆలోచన, వాక్కు అనే అర్థాలున్నాయి. 'న' లేక 'ణ' అనే అక్షరాలకు సంకల్ప క్రియాశక్తి అనే అర్థం ఉండటం వల్ల మనలోని మనోవాక్కు, కాయకర్మలకు అధిపతి అయినాడు కాబట్టి 'గణాధిపతి' అని ఆయనకు కీర్తిస్తాయి.

వినాయకుడు అంటే 'తనకంటే మరొక్క విశిష్ట నాయకుడు లేనివాడు' అని అర్థం. వినాయకుని మించిన నాయకుడు ఈ భూమండలలో మరొక్కడు లేడు. మరొక్క నిఘంటువులో 'గ' అంటే బుద్ధి అని, "ణ' అంటే విజ్ఞానం. బుద్ధి, జ్ఞానాల ప్రదాత, అధిపతి కాబట్టి ఆయనను 'గణపతి' అన్నారు. పాండిత్యం, జ్ఞానం రావాలంటే గణపతిని

తప్పనిసరిగా ఉపాసించాలి. గణేశ ఉపనిషత్తులో ఒక విశేషం చెప్పారు. పరమాత్మ నుండి 'ఓం' అనే ధ్వని పుట్టింది. అది గజాకారమైంది. అందువల్లనే ముత్తుస్వామి దీక్షితులు 'వాతాపి గణపతిం భజే... ప్రణవస్వరూప వక్రతుండం' అని ఓంకార రూప గణపతిని కీర్తించారు. ఓంకారమును బాగా పరిశీలిస్తే గణపతి దర్శనం అవుతుంది.

అంతరజాలంలో శోధన చేస్తే చిత్ర విచిత్ర గణపతి చిత్రాలు మనకు లభిస్తాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దైవం గణపతి అంటే అతిశయోక్తి కాదు. ప్రపంచంలో చాలా దేశాలలో గణపతి ఆరాధన కనిపిస్తుంది. జావా, కాంబోడియా, ఆగ్నేయ ఆసియా దేశాలలో మనదేశంలోలాగే గణపతి ఆరాధన ఉండటం విశేషం.

నిరేశ్వర వాదులైన బౌద్ధులు కూడా గణపతిని తమ దేవతగా చేసుకున్నారు. 'విఘ్నాల రాజు' అని బౌద్ధులు ఒకప్పుడు భావించారు. గ్రీకు పురాణాలను పరిశీలించగా 'దర్మినస్' అనే పేరుతో, రోమనులు 'జేనస్' అనే పేరుతో విఘ్న నివాకర దేవతాస్వరూపంగా పూజించారు. వీరు భారతీయ గణపతికి దగ్గరగా ఉండటం విశేషం. ఈజిప్టు దేశంలో 'గునీస్' అనే పేరుతో ఒక దేవతారాధన ఉంది. ఈ 'గునీస్' 'గణేష్' అనే పేరుకు దగ్గరగా ఉండటం విశేషం. అమెరికాలోని మెక్సికో ఆదివాసులలో గణపతి పూజ కూడా ఉన్నట్లు చరిత్రకారులు చెబుతారు.

మంగోలియన్ చక్రవర్తి కుబ్లయిఖాన్‌కు సంతానం లేకపోతే ఆయన తండ్రి ఆజ్ఞమేరకు గణపతి ఉపాసన చేసి సంతానం పొందినట్లు ఒక ఐతిహ్యం, జావా దేశంలో అత్యంత పురాతనమైన గణపతి విగ్రహం 'డియంగ్ ప్లే బ్యూ'లో ఉంది. దీనిని బట్టి చూస్తే అత్యంత ప్రాచీన సంప్రదాయంలో ప్రపంచంలో చాలా ప్రదేశాలలో గణపతి పూజ విస్తరించి ఉండటం చాలా విశేషం.

గణపతి రూపం విలక్షణమైనది. గజవక్త్రమును నిశింతంగా గమనిస్తే ప్రతి వ్యక్తికి సాధనలో వివేకంతో కూడిన నిశ్చయ సామర్థ్యం కావాలి. సోమరితనం లేని ధృడదక్ష కావాలి. వీటన్నింటినీ సూచించటానికే ఆ పరమాత్మ 'గజవక్త్రము'తో కనిపించాడు.

**శూర్పకర్ణ:** గణపతి చెవులు చేటలవంటివి. ఎందుకనగా ప్రతివాడికి వినటం కంటె చెప్పటం ఎక్కువ ఇష్టం ఉంటుంది. కాని వినటం బాగా అభ్యస్తినే వాడు గొప్ప పండితుడవుతాడని శాస్త్రం చెబుతున్నది విచక్షణతో శిక్షణను పొందటానికే ఈ చెవులు. 'శ్రావణ భక్తిని' సూచించే స్వరూపం ఈ విశేషం.

**తొండం:** దేనినయినా తొందరగా గ్రహించే నేర్పును ఈ తొండం సూచిస్తుంది. ఆశ్చర్యాన్ని కల్గించే శక్తినీ, నేర్పరితనం, వివేకంను అలవర్చుకోవటం మంచిదని సూచించడమే అంతరార్థం.

**లంబోదరం:** ప్రపంచమంతా తన ఉదరమునందే ఉంది. ఆయన కుక్షి నుండే సమస్త బ్రహ్మాండాలు ఉత్పన్నమయినాయని అర్థం. మంచి చెడులు రెండింటిని భరించే సామర్థ్యమును సూచిస్తుంది.

**మూషిక వాహనం:** కోరకయే మూషికం, కోరికను అదుపులో పెట్టుకుంటే ఏ పనిలోనయినా విజయం సాధించవచ్చు.

ఈ విధంగా సంపూర్ణమైన జగత్తుకు సంకేతం మహాగణపతి. నిశిత పరిశీలనకు, మేధా సంపత్తికి చిహ్నం గజాననుడు. ఆత్మతత్వానికి ప్రతీక వినాయకుడు. కుండలినీ శక్తి సంపన్నతకు గుర్తు నాగాభరణుడైన బుద్ధిపతి. యోగ శాస్త్రం మరియు గణేశ అధర్వ శీర్షం ప్రకారం గణపతి మూలాధార చక్రంలో ఉంటాడు. మూలధారం పృధివీ తత్వానికి సంబంధించినది. కాబట్టే వినాయక చతుర్థి రోజున చెరువు నుంచి తెచ్చిన మట్టితో వినాయకుని ప్రతిమను చేసి తిరిగి అక్కడే నిమజ్జనం చేస్తారు.

'కల్కితురాయిలకై తగాద లేదు. గరిక పూజకై తలకాయ నొగ్గు' అని కరుణశ్రీ గారు అంటారు. నిజమే అతి సామాన్యుడు కూడా సులభంగా ఆరాధించే సులభ దైవం గణపతి మాత్రమే. 21 సంఖ్య గణపతికి ఇష్టమైన సంఖ్య. ఏకలింగ తిపత్రములతో అనగా 21 పత్రముల పూజ ఈ రోజు చాలా ప్రసిద్ధగా చేస్తారు. ఈ పత్రములన్నీ

ఆయుర్వేద ఔషధగుణాలు కల్గి ఉండటం విశేషం.

కాబట్టి ఎన్నో ఆధునిక సాంప్రదాయ విశేషాలు కల్గిన ఈ భాద్రపద శుద్ధ చతుర్థి రోజున ఆ మహాగణపతిని ప్రతీవారు తమ యొక్క అహంకార మమకారాల్ని విడచిపెట్టి బుద్ధికుశలతను శ్రద్ధా భక్తులను, విద్యా-వివేకాలను ప్రసాదించాల్సిందిగా వినాయకుడిని, విఘ్ననాయకుడిని, విశ్వకారణుడిని వేడుకుంటే అన్నీ శుభాలే ప్రసాదిస్తాడు.

('ఆంధ్రప్రదేశ్' పత్రిక సౌజన్యంతో)

★★★★★

## షిరిడీలో వెలసిన శ్రీ పంచముఖ విష్ణుగణపతి విశిష్టత-వివరాలు

శ్లో  షిర్డీపురీ రాజిత రమ్యమూర్తిమ్
భక్తైస్సదా పూజిత భద్రమూర్తిమ్
శ్రీ విష్ణు పంచాత్మ గణేశమూర్తిమ్
సేవేముదా సంతత దివ్యమూర్తిమ్

- ప్రొఫెసర్ అప్పల్ల సోమేశ్వర శర్మ
విశాఖపట్టణము

### మందిర వివరాలు

షిరిడీలో శ్రీ సాయిబాబా మందిరానికి 2 కి.మీ. దూరంలో, పడమర దిక్కుగా (పాతనాసిక్ రోడ్డు) కంకూరి గ్రామానికి వెళ్ళేదారిలో, ఎడమవైపు శ్రీ పంచముఖ విష్ణుగణపతి మందిర నిర్మాణం జరిగింది. దాదాపు ఎకరం స్థలంలో ఉత్తరం వైపు వున్న పంటకాలువ గట్టున 'సాయి విహార్' ప్రాంగణంలో ఈ మందిరం నిర్మించబడింది. శ్రీ విష్ణుగణపతి మందిరం, ఇతర నిర్మాణాలు అన్నీ, శ్రీ షిరిడి సాయిబాబా పేరున సేవా కార్యక్రమాలకు అంకితమైన ఒక చారిటబుల్ ట్రస్టు (జ్ఞాన సాయి కేంద్రం), హైదరాబాద్ వారి చేత నిర్వహించబడుతున్నాయి. ఈ ట్రస్టు యజమాని శ్రీ షిర్డి సాయిబాబా.

### పంచముఖ విష్ణుగణపతి - విగ్రహ విశిష్టత

కుండలినీ శక్తికి ప్రతీకయైన ఆదిశేషునిపై పంచముఖాలతో గణనాధుడు ఆశీనుడైవున్నాడు. శ్రీమహావిష్ణువు శయనము కూడా ఆదిశేషుడే. సిద్ధి, బుద్ధి సంయుక్త శక్తిగా శ్రీలక్ష్మి, స్వామి వారి ఎడమ తొడపై ఆశీనురాలైంది. ఈ విశిష్ట గణపతి హేరంబగణపతి, లక్ష్మీగణపతి సంయుక్త రూపంగా విష్ణుగణపతి పేరుతో పిలువబడుచున్నాడు. తమిళనాడులోని మహాబలిపురంలో తయారైన ఈ నల్లరాతి ఏకశిలా విగ్రహం 7½ అడుగుల ఎత్తు, 3½ టన్నుల బరువు గలిగి అతిసుందరంగా చైతన్యం ఉరకలు వేస్తూ విష్ణుగణపతిగా షిరిడీలో అందరినీ అనుగ్రహిస్తున్నాడు.

### నాడీశాస్త్ర పండితుల అభిప్రాయము

ఈ విష్ణుగణపతి విగ్రహం మహాబలిపురంలో రూపుదిద్దుకోవటానికి ముందు, శ్రీ జ్ఞానసాయి కేంద్రం వారు కోయంబత్తూరులోని ప్రముఖ నాడీశాస్త్ర కోవిదులు శ్రీ సుబ్రమణ్యంగారిని సంప్రదించారు. నాడీశాస్త్రం చెప్పిన విధంగా ఈ విష్ణుగణపతి 400 సంవత్సరాలు షిరిడీలో క్షేత్రపాలకుడిగా భక్తులను రక్షిస్తాడని, భవిష్యత్తులో అనూహ్యమైన శక్తి స్వరూపం సంతరించుకొని, దర్శనమాత్రాన భక్తులను అనుగ్రహించి, వారి కష్టాల్ని తొలగించి, కోరికలు తీరుస్తాడని వివరించారు. అలాగే విష్ణుగణపతి మందిరం అతి ప్రసిద్ధ క్షేత్రంగా విరాజిల్లుతుందని, భవిష్యత్తులో అతిశక్తివంతమై నాలుగు ఏనుగులు, నాలుగు దిక్కులు రాత్రి సమయంలో ఈ విష్ణుగణపతికి పహరాగ వుండి, స్వామిని సేవిస్తాయని కూడా నాడీ శాస్త్రజ్ఞులు ఈ మందిర భవిష్యత్తును ఆవిష్కరించారు. భక్తులు స్వయంగా ఈ విష్ణుగణపతిని దర్శించి, ఆరాధించి, ఎనలేని శాంతి సౌఖ్యాలు పొందుతున్నారు.

## ఇక్కడ ఇదో విశేషం

శ్రీ షిరిడీ సాయినాథుని ప్రేరణతో, ఆహ్వానంతో విష్ణుగణపతిగా పిలువబడి, షిరిడీలో తను వెలిశానని, తనను దర్శించుకొనే వారికి మంచి జరుగుతుందని ఎందరో భక్తులకు ఆ స్వామియే ధ్యానంలో చెప్పటం జరిగింది. శ్రీ సాయిబాబాను, సమాధిమందిరంలో దర్శించుకొనే సమయంలో, శ్రీ రేణుకామాత మందిరానికి వెళ్ళే భక్తులకు, చాలా మంది నిష్ఠాపరులకు ధ్యానప్రాప్తి కలిగించి ఆ స్వామియే భక్తుల్ని పిలిపించుకున్న సందర్భాలు ఎన్నో వున్నాయి. ఈ మందిరంలో వున్న రాజమూషిక వాహనానికి చెవిలో భక్తులు వారివారి కష్టాలను చెపితే, మండలం రోజుల్లో (40 రోజుల్లో) అవి నెరవేరుతున్నాయని అనేకమంది భక్తుల అనుభవాలు వెల్లడిస్తున్నాయి. మహిలలు మూషికానికి ఎడమ చెవిలోనూ, పురుషులు కుడి చెవిలోనూ తమ కోరికలను వ్యక్తం చేయటం సంప్రదాయం.

## శాస్త్రపరంగా కొన్ని వివరణలు

### "ఉపాసకానాం హితార్థాయ బ్రహ్మణోరూపకల్పనా"

అని ఋషుల వాక్యం. అనగా ఆయాదేవతాతత్త్వాలు ఆయా మూర్తులలో వ్యక్తమయేటట్లు, ఉపాసకుల సౌకర్యం కొఱకు రూపాలు కల్పించబడినాయి. ఈ పంచముఖ విగ్రహములో 5 ముఖాలు పంచప్రణవాలకు సంకేతము. గణపతి ప్రణవ స్వరూపుడు. స్వామి బ్రహ్మ విష్ణురుద్రేందాది దేవతాగణములకు అధిపతి. అలాగే 36 తత్త్వములకు 'గణము' అని వ్యవహారము. అలాంటి గణములకు అధిపతియగుట వలన, సంపూర్ణ పరతత్త్వమే గణపతి తత్త్వము. ఉపనిషత్తులు, పురాణాలు ధృవపరచిన తత్త్వము ఆధారంగా "వ్యాపకత్వాత్ విష్ణుః" అనగా వ్యాపకత్వం వలన గణనాధునికి "విష్ణుగణపతి" నామము ఉచితమని నాడీ శాస్త్రజ్ఞులు నిర్ణయించారు. ఇప్పుడు గణపతి విష్ణువులో లీనమయ్యాడని నాడీశాస్త్రజ్ఞులు చెప్పారు.

"త్వం మూలాధారే స్థితోఽసి నిత్యం" అను ఉపనిషద్వాక్యము ప్రమాణంగా, గణపతి స్థానము మూలాధారము. పరావాక్కు, గణపతికి స్థానమైన మూలాధారమున ఉత్పన్నమైన వైఖరీ వాక్కుగా అభివ్యక్తమవుతుంది. గనుక గణపతి వాక్కులకు అధిపతి.

శ్రీ లక్ష్మీగణపతి ధ్యానశ్లోకమునకు అద్భుత, సుందర ప్రతిరూపము ఈ పంచముఖ విష్ణుగణపతి విగ్రహము. అనగా మాదీ ఫలము, గద, చెఱకు విల్లు, త్రిశూలము, చక్రము, శంఖము, పాశము, కలువపువ్వు, వడ్లకంకి, తనదంతకము, పదిచేతులలో ధరించినటువంటిన్ని తుండముతో (కుడివైపు వంగిన) రత్నకలశమును ధరించినటువంటిన్ని, చేతిలో పద్మము ధరించిన వల్లభను (శ్రీలక్ష్మిని) ఆలింగనము చేసుకొని స్వామి తన ఎడమతొడపై కూర్చుండబెట్టుకున్నటువంటి, విశ్వఉత్పత్తి, స్థితి లయకారుడగు శ్రీ విష్ణుగణపతి "సర్వఇష్టప్రదాత" శక్తి స్వరూపుడు. ఓంకార ముఖుడైన వేదపురుషడగుటవలన లంబోదరుడనియు, శబ్దరూపుడైన గణపతికి మూషికము వాహనమని శాస్త్రము ప్రమాణము. విషయలాలస నిర్మూలనకు సంకేతమే స్వామి ఎలుకను వాహనంగా చేసుకొనుటలోని ఆంతర్యం. విష్ణుగణపతి వీరాసనంలో కూర్చుండుటవలన యోగసాధన లక్ష్యాన్ని సూచిస్తుంది. క్షేత్రము, ఆకారము, ఆకర్షణ, చైతన్యము కలిగిన ఈ విష్ణుగణపతి శ్రీ సాయినాథుడు ఎంపికచేసిన శక్తిస్వరూపుడు, మనదేశంలోని విశిష్ట మందిరంగా విరాజిల్లుతోంది.

(శాస్త్రపరమైన పై వివరణములు యిచ్చినవారు కీర్తిశేషులు శ్రీ పూడిపెద్ది లక్ష్మణభరద్వాజ (విశాఖపట్టణం). వీరు శ్రీ గణేశ పురాణాన్ని సంస్కృతం నుండి తెలుగుసేత చేశారు. ఈ గ్రంథాన్ని శ్రీ జ్ఞానసాయి కేంద్రం వారు ముద్రించి, షిరిడీలో వెలసిన శ్రీ పంచముఖ విష్ణుగణపతి విగ్రహప్రతిష్ఠ, అనగా 13-6-2002వ తేదీన ప్రచురించి విడుదల చేశారు. శ్రీ గణేశ పురాణం హైదరాబాదు (040-27642459), షిరిడీ ఆఫీసు సాయి విహార్‌లో (02423)256510ను సంప్రదించి పొందవచ్చును.)

★★★★★